నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గురువారం
4 ఏప్రిల్
2024
పేజీలు 12

ప్రకాశం బాపట్ల

నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధన పై అవగాహన ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి

బాపట్ల, మేజర్న్యూస్: సాధారణ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలపై అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బాపట్ల జిల్లా కేంద్రం కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశమయ్యారు.నామినేషన్ ప్రక్రియ ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయినందున ఎస్సీ అభ్యర్థులు నామినేషన్లను మాత్రమే స్వీకరిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో వేమూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయినందున ఎస్సీ అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.25 వేలు డిపాజిట్ చేయవలసి ఉండగా, ఎస్సీ రిజర్వ్ అభ్యర్థులకు 50 శాతమే డిపాజిట్ చేయవచ్చన్నారు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటలకు జరుగుతుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు సాయంత్రం మూడు గంటలలోగా ఆర్వో కార్యాలయంలో ఉంటే వారిని అనుమతిస్తామన్నారు. నామినేషన్ సమయంలో ఆర్వో కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు, వీడియోల నిఘా ఉంటుందన్నారు. ఈ నెల 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. నామినేషన్ పత్రాలలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అభ్యర్థులు పూరించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా స్పష్టం చేశారు. నామినేషన్ వేసే అభ్యర్థి పేరు ఓటర్ జాబితాలో ఉండాలని, ఫామ్-26 కింద అఫిడివిట్ సమర్పించాలని, మూడు నెలల క్రితం తీసిన ఫోటోలు, నాలుగు నామినేషన్ వేయవచ్చన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతిపాదించే అభ్యర్థులు ఫామ్-ఏ, ఫామ్-బి లను జతపరచాల్సి ఉంటుందన్నారు. కొత్త బ్యాంకు ఖాతా తెరిచిన తదుపరి, ఆ ఖాతానే వినియోగించాలన్నారు. అభ్యర్థిపై క్రిమినల్ కేసులు నమోదై, అవి పెండింగ్ లో ఉండడం, లేదా శిక్ష పడి ఉంటే అలాంటి వాటిపై టీవీ ఛానల్స్, పత్రికలలో ప్రచురించాల్సి ఉందన్నారు. నామినేషన్ ప్రక్రియ తదుపరి అభ్యర్థులు తమకు ఏజెంట్లు నియమించుకునే అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామ య్య, బిజెపి నాయకులు కె.వి.రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, సిపిఎం నాయకులు ఎం.కోటేశ్వరరావు, బిఎస్పి నాయకులు కె.కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ.బాలాజీరెడ్డి, వైసిపి నాయకులు ఐ.మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఓరుగంటి రెడ్లు తెదేపా వైపే మొగ్గు

బాపట్ల టౌన్, మేజర్న్యూస్:ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా దరివాదకొత్త పాలెం పంచాయతీ వద్ద బాపట్ల మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఓరుగంటి రెడ్డి నాయకులతో కలిసి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ని కలిసి వినతిపత్రం అందజేశారు.చంద్రబాబు వెంటనే స్పందించి ఓరిగంటి రెడ్డి సంక్షేమము, అభివృద్ధి కోసం కృషిచే స్తాను అని అనడం సంతోషమన్నారు. అదేవిధంగా 36వేల మంది రెడ్డి కులస్తులు కోసం కల్యాణ మండప ము స్థలం ఏర్పాటు చేస్తాను అనడం ఓరుగంటి రెడ్డి కులస్తు లందరూ చంద్రబాబు కి ధన్యవాదములు తెలి పారు. అదేవిధంగా మర్రిపోలు జస్వంత్ రెడ్డి విగ్రహాన్ని బాపట్ల ప్రాంతంలో ప్రభుత్వ ఖర్చులతో ఏర్పాటు చేస్తాను అని చెప్పటం తో జస్వంత్ రెడ్డి కుటుంబ ఆయనకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉమ్మడి కూటమి నాయకులు

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం లోని ఇస్లాంపేట, షాదీఖాన, 6వవార్డులోని ఈద్గా వద్ద ముస్లిం యువత ఆధ్వర్యం లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి టి కృష్ణప్రసాద్, జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు.

అశోక్ బాబును ఆశీర్వదించండి -వరికూటి లక్ష్మి

భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో మూడవ రోజు బుధవారం ప్రచారంలో వరికూటి లక్ష్మి పాల్గొన్నారు.ప్రతి ఇంటి వద్ద ఆమె మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుకి తమ అమూల్యమైన ఓటును వేసి రాష్ట్రంలో తిరిగి మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని,అదేవిధంగా వేమూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేస్తున్న తన భర్త వరికూటి అశోక్ బాబును గెలిపించాలని అశోక్ బాబు సతీమణి వరికూటి లక్ష్మి కోరారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె భట్టిప్రోలు మండలంలోని అద్దేపల్లి గ్రామంలోని మార్కెట్ వెనుక వికలేశ్వర నగర్ లో పర్యటించారు.ప్రతి గడపకు వెళ్ళి మహిళలకు బొట్టుపెట్టి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త అశోక్ బాబు ను ఆశీర్వదించాలని ఆమె కోరారు. అనంతరం ఈ సందర్భంగా వరికూటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలన్నా, మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి నాయకులు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆమె అన్నారు. ప్రతి అవ్వా తాత ల ముఖాలలో చిరునవ్వులు ఉండాలంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితా మల్లేశ్వర రావు,గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్మయి చన్నయ్య,జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,ఎంపీటీసీ కవుతరపు పద్మావతి, పలువురు గ్రామ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

వేమూరులో టీడీపీ ఎన్నికల ప్రచారం

వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలన్న,యువత భవిష్యత్తు బాగుండాలన్న రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం లో భాగంగా వేమూరు లో భవిష్యత్ గ్యారెంటీ, బాబు షూరిటీ,సూపర్ సిక్స్ పథకాల గురించి టిడిపి నాయకులు వేమూరు గ్రామంలో బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని, యువతకు ఉద్యోగాలు లేక ప్రతి ఒక్కరి భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు.రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తయారయిందని విమర్శించారు.చంద్రబాబు ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని యువత ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమూరి మురళీకృష్ణ, అమ్మిశెట్టికిషోర్, దొప్పలపూడి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

నిజాంపట్నం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నంలోని 3 సచివాలయాలకు సంబంధించిన 13 మంది వాలంటరీలు బుధవారం వారి పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శి ప్రసాద్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వృద్ధులకు, వితంతువులు, వికలాంగులు, పింఛన్ కొరకు కార్యాలయాలు చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారని మానవత్వంతో వాలంటీ వ్యవస్థను తీసుకు రావడం జరిగిందని అందులో భాగంగా మేము వాలంటీర్లుగా నియమించ బడ్డామన్నారు. మాకు వేతనం తక్కువైన మానవత్వంతో సేవాదృక్పథంతో అందరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఇలాంటి మమ్మల్ని తెలుగుదేశం పార్టీ నాయకులు మాపై పార్టీ రంగులు పులమడంతో మన స్థాపనకు గురై మా పదవులకి రాజీనామాలు చేస్తున్నట్టు వారు ప్రకటించారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవ్వాలంటే వైసీపీని గెలిపించాలి

వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: పేదలకు అందే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తొలుతగా అంబేద్కర్ నగర్, సత్యనారాయణపురం,దళిత కాలనీలలో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీకున అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ కూడా అందించకుండా చంద్రబాబు నాయుడు కుట్ర చేశారని విమర్శించారు.ఎన్నికలకు ఇరుగు పొరుగు పార్టీలను కలుపుకొని కూటమిగా చంద్రబాబు నాయుడు ఓట్ల కోసం వస్తున్నాడని రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి ని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఆయన తోపాటు ఎంపీపీ యల్లమాటి మోహనరావు, జడ్పిటిసి గాజుల హేమలత, సర్పంచ్ సజ్జ శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బొల్లి ముంత ఏడుకొండలు,దాసరి ముత్తయ్య, దున్న మేరేస్ బాబు,బొ ల్లెద్దు గోపీనాథ్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్,జేఏసీ కన్వీనర్ దాది సుబ్బారావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు,పి ఏ సి ఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్,కోగంటి లవకుమార్ ఎంపీ టీసీ సభ్యులు తలతోటి సువర్ణ రాజు,గుమ్మడి దానియేలు,పిల్లి శ్యాం ప్రసాద్,గుమ్మడి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మోపిదేవి ఇచ్చిన పదవులు అనుభవిస్తూ ఆయననే విమర్శిస్తావా : యాదవ సంఘం నాయకులు

నిజాంపట్నం, మేజర్న్యూస్: టిడిపి నాయకుడు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య వైసీపీ పార్టీలో ఉండి పార్టీని, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావుని, యాదవ సామాజిక వర్గాన్ని నమ్మించి ఎంపీపీ, జడ్పిటిసి పదవులు అనుభవిస్తూ ప్యాకేజీకి ఆశపడి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లడం ఆయన ఎంత నీచానికి దిగజారుడు తనానికి మండలం లోని యాదవులంతా అర్థం చేసుకోవాలని కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ పందర బోయిన బసవ పున్నారావు యాదవ్ ఆరోపించారు. నిజాంపట్నం ఎంపీ మోపిదేవి వెంకటరమణ రవు నివాసంలో బుధవారం యాదవులంతా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 40 సంవత్సరాల నుండి మండలంలోని యాదవులం దరము ఎంపీ మోపిదేవి వెంటే ఉన్నామని మాకు అనేక పదవులు మోపిదేవి సోదరులు ఈయటం జరిగిందని అలాంటి మాకు సుబ్బయ్య అనే వ్యక్తి గత పది సంవత్సరాల క్రితం పార్టీలోకి వచ్చి మమ్ములను నమ్మించి మోపిదేవి సోదరులకు దగ్గరయ్యారని అయితే సుబ్బయ్యను నమ్మి ఎంపీపీ, జడ్పిటిసి పదవులు కట్టబెట్టారని అవి అనుభవిస్తూ ప్యాకేజీ మాట్లాడుకుని టిడిపిలో చేరటం యాదవ సామాజిక వర్గాని సుబ్బయ్యఒక శాపంలా మారారని ఆయన ఆరోపచారు. డబ్బులకి ఆశపడి వెళ్లే వాడివి ఇచ్చిన జడ్పిటిసి పదవికి రాజీనామా చేసి వెళితే నీపై ఆరోపణలు చెయ్యమని ఆ పదవులు అనుభవిస్తూ తెలుగుదేశం పార్టీలో చేరి మళ్లీ తిరిగి ఎంపీ మోపిదేవిని, యాదవ కులస్తుల్ని విమర్శిస్తాం యాదవులంతా నిన్ను క్షమించరని ఆయన ఖండించారు. ఎప్పుడైతే నీవు తెలుగుదేశం పార్టీలో చేరేవు అప్పుడే ఒంటరి వాడివి అయిపోయావని మీ వల్ల ఆ పార్టీకి ఒక్క ఓటు కూడా వెళ్ళదని ఆయన అన్నారు. ఇకనైనా విమర్శలు మాని జడ్పిటిసి పదవికి రాజీనామా చేసి వేరే పార్టీలో తిరగాలని ఆయన హెచ్చరించారు. నిజాంపట్నం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నర్రా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ అర్హత లేని చోట నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మా యాదవ నాయకుడైన సొసైటీ ప్రెసిడెంట్ మరక శ్రీనివాసరావుని విమర్శించడం దెయ్యాలు వేదాలు పలికినట్టు ఉందని ఆయన ఎద్దేవ చేశారు. కొండెపు శ్రీనివాసరావు అనే వ్యక్తిని యాదవులందరూ అసహ్యించుకుంటే వెళ్లి తెనాలిలో జీవిస్తున్నాడని అతనికి ఓటు నిజాంపట్నంలో ఉందా లేక తెనాలిలో ఉందా అతను కూడా తెలీదని అలాంటి నీవు మరక శ్రీనివాసరావు ని విమర్శిస్తావా అని ఘాటు గా ప్రశ్నిం చాడు. నీకు సుబ్బయ్యకు నిజాంపట్నంలో పదిమంది కూడా మద్దతు లేక అముదాలపల్లి వెళ్లి ప్రెస్ మీట్ పెట్టావు అంటే మీ నాయకత్వం ఏంటో ప్రజలకు అర్థమైందని ఆయన అన్నారు ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అముదాలపల్లి సర్పంచ్ నర్ర కృష్ణ ,పల్లపట్ల సర్పంచ్ గంగుల వెంకటరత్న ప్రసాద్, వార్డు నెంబర్లు మాజీ పంచికట్ల వెంకటేశ్వర్లు, నాయకులు, మండలంలోని యాదవ సమాజ వర్గానికి చెందిన యాదవులు పాల్గొన్నారు.

టీచర్లపై కలెక్టర్ ఆగ్రహం

విధుల్లో నిర్లక్ష్యపు తీరును వీడాలి, మెరుగైన విద్యా బోధన అందించాలి

పాలుట్లలో గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్ :
విద్యాబుద్ధులు నేర్పకుండా విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టీచర్లపై జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల గ్రామంలో నిర్వహించిన ' స్వీప్ ' కార్యక్రమంలో పాల్గొన్న అయన స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, పుస్తకాలలోని ప్రశ్నలు అడిగి వారి ప్రతిభా స్థాయిని పరీక్షించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పలేకపోవడంతో, వారి తరగతులకు తగిన విధంగా ఎందుకు బోధించలేకపోతున్నారని టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఇక్కడే ఉండాల్సిన టీచర్లు ఉండటం లేదని, పాఠశాలకు కూడా రావడం లేదని, వారి స్థానంలో అర్హతలేని ఇతరులతో పాఠాలు చెప్పిస్తున్నారని వారు వివరించారు. దీనితో సంబంధిత టీచర్లపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. పరిస్థితిని పర్యవేక్షించకుండా ఏమి చేస్తున్నావని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిపైనా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకుంటానని స్థానికులకు కలెక్టరు భరోసా ఇచ్చారు.

రీ వెరిఫికేషన్ పేరుతో తమ ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలను అటవీ శాఖ అధికారులు తీసుకున్నారని, నాలుగు నెలలైనా తమకు తిరిగి ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని స్థానికులు చెప్పారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఈ నెల ఆరో తేదీ నాటికి పట్టాలను తిరిగి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములలో స్థానికులకు అధిక రాబడిని ఇచ్చే హార్టికల్చర్ సాగును ప్రోత్సహించాలని ఐ.టీ.డీ.ఏ. పీ.ఓ.కు చెప్పారు. అటవీ భూముల ఆక్రమణకు పాల్పడవద్దని స్థానికులకు కూడా ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించకుండా సాగు చేసుకుంటూ స్థానికులు సహకరిస్తే ప్రభుత్వ యంత్రాంగం కూడా మరింత ప్రయోజనం కలిగేలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ బిడ్డలకు బాల్యవివాహాలు చేయవద్దని, కనీసం 18 సంవత్సరాలు అమ్మాయికి నిండే వరకు ఆగాలని కలెక్టర్ సూచించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రతి ఆడపిల్ల కనీసం 12వ తరగతి పూర్తి చేసే వరకూ చదివించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఐ.సి.డి.ఎస్. సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించగా, పాలు, కోడిగుడ్లు, ఇతర పదార్థాలను ఎర్రగొండపాలెం నుంచి తమకు చేర్చే ప్రక్రియలో నిబంధనల వలన తమపై ఆర్థిక భారం పడుతున్నదని, సరైన రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామం అయినందున నేరుగా తమకు అందేలా చూడాలని అంగన్వాడి కార్యకర్తలు ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ దిశగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రేషన్ సరుకులలో కందిపప్పును కేటాయించేటప్పుడు కూడా గిరిజన గ్రామాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్హులకు పక్కా ఇల్లు కేటాయించేలా చూడాలని స్థానికులు కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఐ.టీ.డీ.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రా రెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ.రాహుల్ మీనా, డీ.డీ.పీ.టీ.(మార్కాపురం) జి.విష్ణేష్ అపావ్, సబ్ డీ.ఎఫ్.ఓ. ఏ.వేణు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, డీ.ఎల్.డీ.ఓ. సాయి కుమార్, తహశీల్దార్ సోమా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

- వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి శివ ప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మ పిలుపు

తాళ్ళూరు, మేజర్‌న్యూస్: ప్రజలకు అవసరమైన అన్ని వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చి జవాబుదారీతనాన్ని పెంచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. ముందుగా వెంకాయమ్మ, శివ ప్రసాదురెడ్డి, ఆయన సతీమణి నందినీలాను వైఎస్సార్ సీపీ శ్రేణులు గజమాలతో సత్కరించి, మేళతాలతో ర్యాలీ నిర్వహిస్తూ మహిళలు హారతులిచ్చి పూలు జల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చి విద్యకు జగనన్న పెద్దపేట వేశారన్నారు. నాడు-నేడు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యాసంస్థల దీటుగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా బిడ్డ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జీలు చిన్నపురెడ్డి మస్తాన్ రెడ్డి, ఎం.నరసింహారెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి. నాగరాజు, రాష్ట్రవైకాపా సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌లు పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి, కోట శివలక్ష్మీ వెంకట రామిరెడ్డి, చిమాట సుబ్బారావు, మేకల చార్లెస్ సర్జన్, మందా శ్యాంషన్, సొసైటీ చైర్ పర్సన్‌లు కుమ్మిత జయ రామిరెడ్డి, వై.యలయంద రెడ్డి, మాజీ జడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ పులి ప్రసాదురెడ్డి, జిల్లా యూత్ వింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి నాగ మల్లేశ్వరరెడ్డి, జిల్లా, గుజ్జుల తిరుపతి రెడ్డి జిల్లా పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామకృష్ణ, సొసైటీ మాజీ డైరెక్టర్ గువ్వల వెంకట శ్రీనివాసులురెడ్డి, నాయకులు మాజీ ఛైర్మన్ కటకం శెట్టిశ్రీనివాసరావు, గుజ్జలయోగిరెడ్డి, ఎన్‌సి సెల్ అధ్యక్షులు, పూనూరు దేవదానం, పుట్ట హరి బాబు తదితరులు పాల్గొన్నారు.

'ఏబియంకు పూర్వ వైభవం మనందరి బాధ్యత'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఘన చరిత్ర కలిగిన ఏబియం విద్యా సంస్థలకు పూర్వ వైభవం తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఏబియం విద్యా సంస్థల కరస్పాండెంట్ గారపాటి పుష్పరాజు అన్నారు. బుధవారం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ఒంగోలు నడిబొడ్డులో సువిశాలమైన ప్రాంతంలో ఎంతో మంది మిషనరీలు సేవ చేసిన పరిశుద్ధ స్థలం అన్నారు. ఇక్కడ నుంచి ఎన్నో వేలమంది ఉన్నత స్థితిలో ఉండడానికి తోడ్పాటు పడిన విద్యా సంస్థ అని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, రీటైర్డ్ లైబ్రేరియన్, ఏబియం పూర్వపు విద్యార్థి పులగుర జయాశీలరావు మాట్లాడుతూ శర్మ కళాశాల వ్యవస్థాపకుల పిల్లలు కూడా తనతో పాటు ఇక్కడే విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. గతంలో ఇక్కడ సీటు దొరకాలంటే కష్టంగా ఉండేదని అటువంటి ఉన్నత విలువలు ఉన్న కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని, నేటి నుండి విద్యార్థుల కోసం క్యాంపెన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కళాశాల కరస్పాండెంట్‌గా బాధ్యతలు తీసుకున్న పుష్పరాజు ఆధ్వర్యంలో ఈవిద్య సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి పి.మధుసూధనరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అంతర్జాల సదస్సుకు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని డీఎస్ ప్రభుత్వ మహిళా కళాశాల నందు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఐక్యూఎసి సంయుక్తంగా నిర్వహించిన జాతీయ అంతర్జాల సదస్సు టైని వండర్స్, బిగ్ ఫ్యూచర్ నానో మెటీరియల్స్ మీద వెబినర్ ఘనంగా జరిగింది. జాతీయ అంతర్జాల సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి తొలిపలుకులతో ప్రారంభించారు. అనంతరం రసాయన రసాయన శాస్త్రం విభాగ అధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి పార్టిసిపేంట్స్‌కి ఆహ్వానం పలుకగా భౌతిక శాస్త్రం డాక్టర్ పి ఇందిరా రిసోర్స్ పర్సన్‌కి స్వాగతం పలకగా, మొదటి సెక్షన్లో డాక్టర్ జేఎన్ కిరణ్ మొదలు పెట్టారు. డాక్టర్ జె.ఎన్. కిరణ్‌కి, డాక్టర్ యన్.మంజుల భారతి స్వాగతం పలికారు. ప్రొఫెసర్ ఎన్‌వి యస్ వేణుగోపాల్‌ను, డాక్టర్ కె.ప్రతాప్ పరిచయం చేశారు. డాక్టర్ టి. అనిల్ కుమార్‌ను, డాక్టర్ కె. ప్రతాప్ పరిచయం చేశారు. డాక్టర్ టియంవికే వి. ప్రసాద్‌ను, డాక్టర్ మున్నంగి శ్రీనివాస రెడ్డి డాక్టర్ కె. ప్రతాప్ పరిచయం చేశారు. చివరిగా పార్టిసిపెంట్స్ అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. తదుపరి బౌతికశాస్త్రం అధ్యాపకుడు శ్రీ బిట్రగుంట శ్రీనివాసరావు వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ అంతర్జాల సదస్సులో 273 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నందుకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులను మరియు సాంకేతిక సహకారం అందించిన జె.ఎన్.సురేష్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాలం ద్వారా పాల్గొనిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గత నెల 31 రాత్రి సుమారు 8 గంటల సమయంలో ముండ్లమూరు గ్రామం బయట చిలకలేరు వాగు దగ్గరలో రోడ్డుపై నడిచి వస్తుండగా గుర్తుతెలియని వాహనం గుద్దటంతో తలకు రక్త గాయా లు అయ్యి అంబులెన్స్ లో అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కొరకు రిమ్స్ ఒంగోలునకు చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.కావునఆ వ్యక్తి గురించి ఏదైనా ఆచూకీ తెలిసిన యెడల ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో తెలుపవలసిందిగా ఎస్.ఐ కోరారు.

నాగులుప్పలపాడు చెక్‌పోస్ట్ వద్ద నగదు సీజ్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లిన కుమార్తెకు వెస్ట్రన్ మనీ ద్వారా డబ్బులు పంపిపచేందుకు ఒంగోలు వెళుతున్న వ్యక్తి వద్ద 99500 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తండ్రి విదేశాల్లో ఉన్న కుమార్తెకు డబ్బులు అందించాలని, నగదు ఇవ్వమని ప్రాధేయపడినప్పటికీ కనికరం చూపలేదు. నగదు సీజ్ చేసామని మీ విన్నపాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో విదేశాల్లో ఉన్న కుమార్తె డబ్బులు అందించలేకపోయిన ఆ తండ్రి బోరుమని విలపించారు.

గుంటకను పరామర్శించిన కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి తల్లి గుంటక రామ సుబ్బమ్మ అకాలమరణం చెందడంతో బుధవారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి మృతురాలి భౌతికకాయానికి నివాళులర్పించి జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసుబ్బమ్మ అకాలమరణం బాధాకరమని అన్నారు. ఈకార్యక్రమంలో కదిరిపార్థసారథి వెంట వైసిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్), పలువురు నాయకులు ఉన్నారు.

కడియాల లలిత సాగర్‌ని కలిసిన బిజేపీ నాయకులు

తాళ్లూరు, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గంలో కడియాల లలిత సాగర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమా వేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి తెలుగు దేశం అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీని బలపరుస్తూ తాళ్లూరు మండల పరిధిలోని శివరాంపురం గ్రామానికీ చెందిన బిజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమా ర్, గంగవరం మండల అధ్యక్షులు పులి వెంకట్రావు, జిల్లా నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోని కి రావాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే, పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవ్వాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయు డు అధికారంలోనికి రావాలని మాజీ మంత్రి నక్కా ఆనం దబాబు తనయుడు డాక్టర్ నక్కా అఖిలేష్ తెలియ జేశా రు. బుధవారం వేమూరు మండలంలోని చంపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.వేమూరు నియో జకవర్గ అభివృద్ధికి ఆనంద బాబు చేసిన కృషిని వివరిస్తూ ఆనందబాబును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్ర బా బు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథ కా లు,మహిళా శక్తి పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి ప్రజా సంక్షేమం సాధ్యమని తెలుగుదేశం మిత్ర పక్షాల నాయకులు అన్నారు. టిడిపి అధిష్ఠానం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమాభివృద్ధికి సంభందించి మినీమే నిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలపై టీడీపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని సి.నాగులవరం, కంభం పాడు గ్రామాలలో మండల తెలుగుదేశం ప్రధానకా ర్యదర్శి మన్నేపల్లిశ్రీనివాసులు అధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల లో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలు అంది ంచి రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి టీడీపీ అధిక ప్రాధా న్యత ఇస్తున్నట్లు అభివృద్ధి ప్రజాసంక్షేమం అమలు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయ మని అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సుప్రయాణం,తల్లికి వందనం కింద చదువు కునే పిల్లలందరికీ సంవత్సరానికి 15వేల రూపాయలు, ప్రతిమహిళకు నెలకు 1500 రూపాయలు బ్యాంకుఖా తాలో జమ, అన్నదాతలకు సంవత్సరానికి 20వేల రూపాయలు సాయం, నిరుద్యో గులకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగభృతి ప్రతిమహిళకు సంవత్సరా నికి ఉచితంగా మూడుగ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు అంతేకాకుండా సామాజిక పింఛన్ నెలకు 4000 రూపాయలు ఇంటివద్దే అందజేయనున్నట్లు బిసి ఎస్సీ మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించనున్నట్లు ప్రజలకు వివరించారు. ఈ సందర్భ ంగా రాష్ట్రంలో ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రప్రజలను నమ్మించి మోసపూరిత మాటలు చెప్పి అధికారం చేపట్టి గత ఐదుసంవత్సరాల పాలనలో అవినీతి అక్రమాలు భూకుంభకోణాలు దోపి డీలు అరాచకాలు ఇసుక లిక్కర్ మైనింగ్ మాఫి యాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి సంక్షేమాన్ని విస్మ రించారని అదేవిధంగా మద్యపాన నిషేధం అనిచెప్పి గ్రామాలలో కార్యకర్తలచే బెల్టుషాపులు నిర్వహించి మద్యాన్ని విస్తరించి పేదకుటుంబాల జీవితాలు నాశనం చేస్తున్నారని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి వీడ్కోలు పలికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చంద్రబా బు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రామరా జ్యం స్థాపించడానికి ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కుఉగ్రనరసిం హారెడ్డి, యంపీగా మాగుం ట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుమీద ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాల కొండ య్య, మాజీ ఎంపిపి టి.పెద అల్లూరయ్య, కామన బోయిన వెంకటస్వామి (సర్పం చ్), షేక్ అబ్దుల్లా, పోకల మాల్యాద్రి, మన్నేపల్లి మహేంద్ర, బత్తులవెం కటాద్రి, షేక్ నాయబ్ రసూల్, తోట రామయ్య, బం డారు వెంకటరామయ్య, బోయిన మాలకొండ య్య, ఊసా బ్రదర్స్, సత్యం, ఆంజనేయు లు, పలు వురు నాయకులు కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

రేపల్లె, మేజర్న్యూస్: వేసవి వడ గాల్పుల తీవ్రత రోజు, రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డిఓ హేల షారోన్ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో బుధవారం వడ గాల్పులపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంత పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల న్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున ప్రజలం దరూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. వడ గాడ్పులకు ప్రాణనష్టం వాటిల్లకుండా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, ప్రయాణి కులు ఎక్కడ ఎక్కువగా ఉంటారో చూసుకొని ఆయా ప్రాంతాలలో చలివేంద్రాలను సక్రమంగా నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వడ దెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తుగా తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇచ్చిన దృష్ట్యా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ప్రజలకు తాగు నీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వడదెబ్బ బారిన వారికి వెంటనే తగిన చికిత్స అందించేలా అర్బన్ హెల్త్‌సెంటర్లలో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వడగాడ్పులు పెరిగితే పశువులు, గేదెలు, పక్షులు, జంతువులు మృతి చెందే అవకాశం ఉందని, మర ణాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆశ వర్కర్ల ద్వారా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఓర్ఎస్ అందుబా టులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీ రు ఇబ్బందులు లేకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు.

రాజకీయ స్వలాభం కోసం జగన్మోహన్ రెడ్డి పెన్షన్ ఇవ్వకుండా వేధిస్తున్నారు

-పెన్షన్ దారులు

చెరుకుపల్లి, మేజర్న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చినప్పటి నుండి అనేక వర్గాల వారిని మోసం చేసుకుంటూ వచ్చింది. ఇప్పుడు ఎన్నికలను అడ్డం పెట్టుకొ ని వృద్ధులను, వికలాంగులను పెన్షన్ ఇవ్వకుండా జగన్మో హన్ రెడ్డి తను రాజకీయ స్వలాభం కోసం వేధిస్తున్నారని పెన్షన్ దారులు వాపోతున్నారు. ఒకటవ తేదీన ఇవ్వాల్సిన పెన్షన్ రెండు రోజులు తర్వాత మూడో తేదీ ఇస్తున్నారు అని తెలుసుకొని పంచాయతీ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో పెన్షన్ దారులు ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చారు. ఎండలో నుంచొని సహనం కోల్పోయిన పెన్షన్ దారులు అధికారులు నిలదీగా ఈరోజు కూడా డబ్బులు రాలేదని సమాధానం చెప్పారు. దీంతో ఆవేశానికి లోనైనా పెన్షన్ దారులు ప్రతినెలా ఒకటో తేదీన మాకు డబ్బులు ఇవ్వాల్సిన సంగతి జగన్మోహన్ రెడ్డి తెలియదా అని అధికారులును నిలదీశారు. మా పెన్షన్ డబ్బులను వేరే ఇతర కారణాలకు వాడుకొని మమ్మల్ని ఇంత ఇబ్బందికి గురిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి బాగుపడడు అని శాపనార్థాలు పెడుతున్నారు. పెన్షన్ డబ్బులు రాక అవసరాలకు, మందులకు వాడుకోవటానికి డబ్బులు లేక మేము ఎంత ఇబ్బంది పడుతున్నాం. అయ్యా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ పంతం వికలాంగులపై వృద్ధులు పై చూపకు పెన్షన్ డబ్బులు వదిలి మా ప్రాణాలు కాపాడమని వేడుకున్నారు. పెన్షన్ దారుల ఆవేశాన్ని చూసి ఉదయం నుంచి ఆపిన అధికారులు సాయంత్రం డబ్బులు వచ్చినాయి అని పెన్షన్ దారులకు డబ్బులు ఇవ్వడం మొదలుపెట్టారు.

ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని నాశనం చేశారు: ఉగ్ర

కనిగిరి, మేజర్న్యూస్: అరాచక పాలన సాగిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపు దామని మాజీ ఎమ్మెల్యే టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి నియోజకవర్గం పామూరు ,వెలిగండ్ల మండలాలకు చెందిన వైసీపి నాయకులు టీడీఎ లో చేరారు. పామూరు పట్టణానికి చెందిన 56 కుటుం బాలు, వెలిగండ్ల మండలం పద్మాపురం ఎస్సీ కాలనీకి చెందిన 17 కుటుంబాలు, పామూరు మండలం తిరగలదిన్నె గ్రామానికి చెందిన పలువురు వైసీపిని వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్రెడ్డి ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనా శనం చేసారని విమర్శిం చారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్ర ప్రగతి మళ్ళీ పట్టాలెక్కు తుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు ఉప్పలపాటి హరి బాబు, కావేటి సుబ్బ య్య, తోట రవికు మార్, బోయళ్ళ నారాయణరెడ్డి, ఎన్.సాంబయ్య, బైరెడ్డి జయరామిరెడ్డి, మార్కు, వెలిగండ్ల నాయకులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీడింగ్ రూమ్ సంస్థ ఉచిత చలివేంద్రం ప్రారంభం

మార్కాపురం, మేజర్న్యూస్: ఎస్.సి. వి.కె. నిలయం, రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎస్.సి.వి.కె నిలయం ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, అధ్యక్షు లు డా.ఐ.బాల సుబ్బారావు, ఉపాధ్యక్షు లు శాసనాల వీరబ్రహ్మం, జాయింట్ సెక్రటరీ మసాని మోహనరెడ్డి, కోశాధి కారి పి.మల్లికార్జున రావులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో గుంటక వెంకట రెడ్డి, మొగుళ్లూరి మల్లికార్జున రావు, యక్కలి రమేష్, మద్దాల కృష్ణ రావు, పఠాన్ హుస్సేన్ ఖాన్, కుందూరు వెంకటరెడ్డి, బచ్చు కృషయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు బాపట్లకు నేను

- వర్మ ప్రచారం నేటి నుండి ప్రారంభం

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేం ద్ర వర్మ తమ పూర్తి స్థాయి ఎన్నికల ప్రచా రాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు అనగా తేది: 4-4-24 గురువారం ఉద యం స్థానిక భావనారాయణ స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజల్లో పాల్గొం టారు. అనం తరం మధ్యాహ్నం అప్పికట్ల శివా లయం లో ప్రత్యేక పూజలు నిర్వహి స్తారు. సాయ ంత్రం నుండి 32,33,34 వార్డుల్లో ఎన్ని కల ప్రచారంలో పాల్గొనను న్నట్లు తెలి పారు. ముందుగా 34 వార్డు నుండి ప్రచా రం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

గుంటక రామసుబ్బమ్మకు ఎస్‌టిఆర్ ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలంలోని వెదుళ్ళ చెరువు గ్రామంలో వెలిగండ్ల జడ్పిటిసి సభ్యులు గుంటక తిరుపతి రెడ్డి తల్లి రామ సుబ్బమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందడం జరిగింది. ఆమె మృత దేహాన్ని హనుమంతునిపాడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సత్యం రెడ్డి, ముక్కు శ్రీరాములు రెడ్డి, రామ సుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పెన్షన్ నగదు కోసం వృద్ధుల అవస్థలు

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో పలు గ్రామాల సచివాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం అన్ని సచివాలయాలలో ఆలస్యంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ చేస్తామన్న అధికారులకు సంబంధిత ఖజానాకు నగదు సమయానికి రాకపోవడంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. సాయంత్రం 4 గంటల నుంచి అధికారులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పెన్షన్లు తీసుకునేందుకు పెన్షన్ దారులు ఒకసారిగా ఎగబడ్డారు. ఎట్టకేలకు తమ పెన్షన్ డబ్బులు అందడంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు.

వేమవరంలో మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

బల్లికురవ, మేజర్‌న్యూస్: బుధవారం మండలంలోని వేమవరం గ్రామంలో అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించారు.గ్రామంలో పేరం సుబ్బయ్య కుమారుడు సాయి తేజ (21) ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా ముఖ్య బుక్యా నాయక్ (45) ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వెంకయ్య ఆశ్రమంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

మార్కూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీలోని వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో తిరుమ లశెట్టి శ్రీనివాస రావు మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు పరీక్షలు రాయ డానికి పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు (విజయ్ జానకి డైరీ పార్సెల్ అండ్ అవంతి కూల్ డ్రింక్స్ అండ్ జనరల్) మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలని ఉన్నతమైన భవిష్య త్తుకు చేరాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మం లో వెంకయ్య ఆశ్రమం అధ్యక్షులు శివ రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల సాంకేతిక అభివృద్ధికి సదస్సులు తోడ్పడుతాయి

బాపట్ల, మేజర్‌న్యూస్: నేటి వ్యవసాయ విద్యార్థులకు వ్యవసాయ రంగంలోని శాస్త్ర సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించుకునేందుకు అనేక అవకాశాలున్నాయని, వాటిని అనుసరించడం ద్వారా వారు ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డా. ఆర్.శారద జయలక్ష్మి దేవి అన్నారు. భవిష్యత్తు వ్యవసాయం, వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల ఆలంబనగా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ దిశగా రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం అనే అంశంపై బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక సదస్సు ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వనరుల అలభ్యత, వాతావరణ ప్రతికూల పరిస్థితులు తదితర ఇతర కారణాల వలన వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, దానిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గల మార్గదర్శక సూత్రాలను నిపుణులైన ఉపన్యాసకులచే విద్యార్థులకు బోధించడంలో సదస్సు విజయవంతమైందన్నారు. ఈ సదస్సు ద్వారా శిక్షణ పొందిన వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ విద్యార్థులు తాము పొందిన జ్ఞానాన్ని వ్యవసాయ రంగ ఉన్నతికై వినియోగించి అన్నదాతకు చేదోడుగా ఉండాలని కోరారు. భవిష్యత్తు తరం బాగుండాలంటే విద్యార్థులు ఈ సదస్సులో చర్చించబడిన సాంకేతికత, వ్యవసాయంలో లేజర్, జీనోమిక్స్, బయోఏజెంట్స్, కృత్రిమ మేధ విషయాలపై నేటి నుంచే దూరదృష్టితో ఆలోచించవలసిన అవసరం ఉందని, అంతేకాకుండా ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆకళింపు చేసుకోవడం ద్వారా వ్యవసాయ జ్ఞానాన్ని సముపార్జించుకోవలసిన అవసరం ఉందన్నారు. దేశంలోని వివిధ పరిశోధన రంగ సంస్థలను సందర్శించే అవకాశాలను విద్యార్థులకు కల్పిస్తున్నామని, ఇది వారి సాంకేతిక వృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాస రావు స్వాగతోపన్యాసం చేస్తూఈ సదస్సును బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరుపుకునేందుకు అవకాశమిచ్చిన ఉప కులపతి ఆయన ధన్యవాదాలు తెలియజేసారు.జాతీయ స్థాయిలో జరిగిన ఈ సదస్సు ద్వారా వ్యవసాయ విద్యార్థులు తమ జ్ఞానాన్ని పరస్పరం వ్యక్తీకరించుకోడానికి అవకాశం కల్పించిందన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన పి.జి. డీన్ డా.ఏ.వి.రమణ సదస్సులో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, ప్రధాన వక్తలు అందించిన సమాచారం హాజరైన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వీడ్కోలు నివేదిక సమర్పించారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ సయ్యద్ జవహర్ మాట్లాడుతూ వ్యవసాయ పట్టభద్రులకు అగ్రి క్లినిక్కుల స్థాపనకు తమ బ్యాంకు ద్వారా 25 లక్షల వరకు లోన్లు ఇవ్వడం ద్వారా వృత్తి భద్రత కల్పిస్తున్నామన్నారు. టిష్యూ కల్చర్, గ్రీన్ హౌస్ ల ఏర్పాటుకు కూడా తక్కువ శాతం వడ్డీతో లోన్లు ద్వారా ప్రోత్సాహకాలను ఇస్తున్నట్లు తెలిపారు. స్యూరిటీ లేకుండా 2 కోట్ల వరకు వ్యవసాయ విద్యార్థులకు ఋణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ పరిశోధన పత్రాలను సాంకేతిక పత్రికలలో ప్రచురించడం ద్వారా వాటికి విస్తృత ప్రచారం కల్పించాలని, కె-6 వేరుశనగ విత్తనం పొందినంతటి ప్రాముఖ్యాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని తాము కూడా మరిన్ని రకాలని అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా.కె.ఎస్.ఎస్.నాయక్ కోరారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. జి. కరుణ సాగర్ మాట్లాడుతూ భారత దేశ శక్తి యావత్తు యువత మీద ఆధారపడి ఉందని, ఇటివంటి సదస్సులను సద్వినియోగం చేసుకుంటే అది విద్యార్థుల మానసిక చైతన్యంతో పాటు నూతన వ్యవసాయ రంగ ఉన్నతికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాల మీద విద్యార్థులు రూపొందించిన పరిశోధన పత్రాలను, పోస్టర్లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. సాయిరాం కుమార్, విద్యార్థి విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందబాబు,కృష్ణ ప్రసాద్ ల విజయం కోరుతూ భట్టిప్రోలు లో ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగు దేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కాఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో ఏడవ రోజైన బుధవారం భోగేశ్వరపేట, కూరగాయల మార్కెట్ వెనుక నున్న జెండా చెట్టు బజారులో భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,యడ్ల జయశీలరావు, పునుగుపాటి పున్నారావు,ఆదిన బసవపున్నయ్య,ఆదిన తాండవ కృష్ణ,పద్మజా సుబ్బు, శంషుద్దీన్,డొక్కు శ్రీనివాసరావులు, ఇంతియాజ్,కుక్కల గోపి,బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి పంచాయతీలో గల, లింగారెడ్డిపల్లి గ్రామంలో మన ఊరు మన ఉగ్ర కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్మ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అలాగే కనిగిరి కనకపట్నం కావాలంటే మన ఉగ్ర నరసింహారెడ్డి రావాలని అన్నారు. కనిగిరి టిడిపి అసెంబ్లీఅభ్యర్థి డాక్టర్ శ్రీముక్కుఉగ్ర నరసింహ రెడ్డికి, టిడిపిఒంగోలు పార్లమెంటు అభ్యర్థిశ్రీ మాగుంట శ్రీనువాసులురెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమనిప్రజలకు వివరించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రాజా రామి రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కూరాకు బాల నారాయణ,, దోసపాటి శివకుమారి, దారా నారాయణ, తాతపూడి బుజ్జి, సుమిత్ర తిరుపతిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి, పోతురాజు వీరబ్రహ్మం, కాటేపల్లి చిన్న ఆవులయ్య, కత్తి కిషోర్, కత్తి అజయ్, వంట్రా శీను, షేక్ ఖాసిం వలి, జమ్ముల ప్రసాద్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, నాగేంద్రబాబు, కొండారెడ్డిపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మా చిన్న కొండయ్య, కొండపు రెడ్డి రమణారెడ్డి, రాజేంద్ర, శ్రీను, తిరుపతయ్య, కరవల్ల సుదర్శనం, నాగేంద్రబాబు, దారా బాబురావు, సుంకి శాల కృపయ్య, రీగన్, రాజు, రామయ్య, తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో 50శాతం పైగా పింఛన్లు పంపిణీ

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతినెలా వృద్ధులు వికలాంగులు వితంతువులకు అందిస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బుధవారం మండలంలో సాయంత్రానికి సగటున 50శాతం పైగా పింఛను దార్లకు పింఛన్ అందజేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మండలంలో అన్ని సచివాలయంల వద్ద సిబ్బంది పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఎస్ పురం సచివాలయంలో ఎంపిడిఓ జి.కృష్ణయ్య పలువురు లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయా సచివాలయాల వద్ద లబ్ధిదారులు చేరుకుని పింఛన్ అందుకున్నారు. మొదటిరోజు సాయం త్రం 7గంటలకు సగానికిపైగా పింఛన్లు అందజేయడం విశేషం.

వివాహ వేడుకలో హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామం నందు బుధవారం దర్శి వారి వివాహానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమి రెడ్డి హాజరై నూతన వధువుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ బుధవారం అద్దంకి నియోజకవర్గంలో పలు వివాహ వేడుకకు హాజరయ్యారు. ముందుగా బల్లికురవ మండలం పల్లాపల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి లక్ష్మయ్య, సింగమ్మ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా రవికుమార్ హాజరై నూతన వరుడు సాంబశివరావు కు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామంలో బోయపాటి చౌదరి శ్రీమతి అనురాధ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడి అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావుకు ఆర్యవైశ్యుల సపోర్ట్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు కు కందుకూరు పట్టణ ఆర్యవైశ్య కుటుంబాలు కొండంత అండగా నిలబడుతున్నాయి. టిడిపికి, నాగేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు తెలిపేందుకు వ్యాపారులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి పసుపు కండువాలు కప్పుకుంటున్నారు. తాజాగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి తాతా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలు వార్డులకు చెందిన ఆర్యవైశ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. తాతా లక్ష్మీనారాయణ, తాతా సీతారామాంజనేయులు అండ్ బ్రదర్స్, పద్మనాభుని మార్కండేయులు, కందుకూరు క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తాతామోహన్ రావు అండ్ సన్స్, కందుకూరు మండలం ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి కోట నరసింహం, తుమ్మపూడి సుబ్బయ్య, గుర్రం మహేష్, కారంశెట్టి వెంకన్న, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు అండ్ బ్రదర్స్, గుర్రం హరిబాబు గుర్రం చిన్న అల్లూరయ్య, కొత్త శ్రీనివాసరావు ఇంకా పలు కుటుంబాలు నాగేశ్వరావుకు మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అంతకుముందు గాంధీజీ విగ్రహానికి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఇంటూరి, వేమిరెడ్డిని గెలిపించాలంటూ సౌజన్య ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురు ప్రాంతంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి

వివరిస్తూ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, వార్డు నాయకులు నల్లబోతుల మురళి, జమ్ము చైతన్య లక్ష్మీనారాయణ, ఎలికా మహేష్, అత్తింటి శ్రీలక్ష్మి మరియు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, వార్డు అధ్యక్షులు గుమ్మా శివ, మచ్చా మనోహర్, ముప్పవరపు వేణు, మహిళా నేతలు త్రివేణి, జ్యోతి, మణిదీపిక, రమణమ్మ, విజయలక్ష్మి, అనసూయమ్మ, మయూరి, రసూల్ బి, రాధ, లక్ష్మి, ఎస్తేరమ్మ, అశ్విని శ్రావణి పలువురు నాయకులు పాల్గొన్నారు.

31వ వార్డులో సౌజన్య ప్రచారం....

కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు,

ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని బలపరచాలని కోరుతూ ఇంటూరి సౌజన్య నిర్వహిస్తున్న ప్రచారానికి కందుకూరు పట్టణ ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. 31 వ వార్డు దూబగుంట సమీపంలోని శ్రీరామ్ నగర్ కాలనీ నుంచి అయ్యప్ప గుడి వరకు, అలాగే కోర్టు వెనక విజయనగర్ కాలనీ ప్రాంతాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పసుపులేటి రమణయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు నాయకులు భోగిశెట్టి మోహన్ రావు, నీలిశెట్టి శివరామకృష్ణ, పసుపులేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అధికారం చేపడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు

- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని, వైసిపి పాలనకు చరమగీతం పాడాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని బుధవాడ గ్రామంలో 5వ రోజు ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రాభివృద్ధి కోసమే ఎన్డీయేతో పాత్తుపెట్టుకోవడం జరిగిందని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలు ఇచ్చిన జగన్ వాటిని తుంగలోకి తొక్కి ప్రజలపై భారాలు వేశారని అన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని, రైతులు, శ్రామికులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. ఈ రాష్ట్ర పరిస్థితులు చక్కబడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని 2024 మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఒక్కో రైతుకు 12,500 ఇస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మరొక వెయ్యి కలిపి 13,500 ఇస్తానన్నటువంటి జగన్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 7,500 మాత్రమే ఇస్తున్న పరిస్థితి, క్రాప్ ఇన్సూరెన్స్‌లో అసలు ప్రీమియమే కట్టడమే మానివేసి రైతులకు తీరని ద్రోహం చేశారన్నారు. రైతులకు వడ్డీలేని రుణాలు ఇస్తానని ఈ ఐదేళ్లలో రైతుకు అందించలేదు, చంద్రబాబు గారి హయాంలో 3లక్షల రుణాన్ని రైతుకందిస్తే ఈరోజు జగన్ లక్షకు కుదించాడు, పైగా వడ్డీని రైతులే ముందు కట్టాలనే నిబంధన పెట్టాడని అన్నారు. 9 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తానని హామీ ఇచ్చి నేడు ఎక్కడా చూసిన కోతలే కనిపిస్తున్నాయి, మోటర్లకు స్మార్ట్ మీటర్లు పెడుతూ వారిని మనోవేదనకు గురయ్యే పరిస్థితి తీసుకు వచ్చారని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి అని, ప్రకృతి విపత్తుల నిధి అని చెప్పి వాటికీ అతీగతీలేదని, ప్రతి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజ్‌లు, గౌడన్స్ కడతానని మచ్చుకకు ఒక్క నియోజకవర్గంలో కూడా కట్టని పరిస్థితి. కో-ఆపరేటివ్ సెక్టార్‌ను పునరుద్ధరిస్తానని మాయమాటలు చెప్పి పట్టించుకోకపోగా ఎక్కడా కూడా ఒక మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీని, డైయిరీని తెరవకపోగా చిత్తూరు, ఒంగోలు డెయిరీలను 6వేల కోట్ల ఆస్తులను బయట రాష్ట్రానికి చెందిన సంస్థ అమూల్‌కి కట్టబెట్టడమంటే ఇందులో ఎలాంటి అవినీతి మోసం ఉందనేది ప్రజలు గ్రహించాలన్నారు. డెయిరీ రైతులకు రూ.4 బోనస్ ఇస్తానన్నాడు అదీ కూడా ఎక్కడా అమలు కాలేదు.. రైతుల ట్రాక్టర్లకి రోడ్ ట్యాక్స్, టోల్ ట్యాక్స్ తీసేస్తానన్నాడు అది కూడా ఎక్కడ అమలుకాలేదు,ఆత్మహత్యలు చేసుకున్న ఒక్కొక్క రైతుకి 7లక్షలు ఇస్తానని ప్రగల్భాలు పలికి దాదాపు రాష్ట్రంలో 3వేల మంది రైతులు చనిపోతే కేవలం 454 మందికి మాత్రమే ఇచ్చాడు, హామీ నెరవేర్చాడా లేదా అనేది రైతాంగం విషయంలోనే మనం చూడొచ్చని ఇలాంటి అసమర్థత పాలకుడిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు.తెదేపా అధికారంలోకి రాగానే రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు సాయం పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుకు దన్నుగా నిలబడతామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

ఇంటూరి రాకతో పులకించిన బృందావనం

- ప్రతి గడపలోనూ తొణికిసలాడిన అభిమానం - నీవెంటే మేమంటూ భరోసా ఇచ్చిన స్థానికులు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని 5వ వార్డు బృందావనంలో నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం అట్టహాసంగా సాగింది. విద్యావంతులు, సామాజిక చైతన్యం కలిగిన యువత ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో, ఎప్పుడూ లేనంతగా కాలనీవాసులు స్వచ్ఛందంగా బయటకు వచ్చి నాగేశ్వరరావు మద్దతు పలికారు. ప్రతి ఒక్కరూ సాదరంగా ఆహ్వానిస్తూ, తమ ఇంటిలోకి తీసుకువెళ్లి, కుటుంబ సభ్యుడిలా భావిస్తూ మంచి చెడ్డ చెప్పుకుంటూ నాగేశ్వరరావును ఆశీర్వదించారు.

ఈ దఫా మా ఓటు మీకే, మేము నిర్ణయం తీసుకున్నాము అంటే మాటమీద నిలబడతాం, ఇన్నాళ్ల నుంచి జరిగింది ఒక ఎత్తు, ఇకనుంచి మాలో మార్పును చూస్తారు, అదే స్థాయిలో రేపు గెలిచాక మీరు కూడా మాకు ప్రాధాన్యత ఇవ్వండి అంటూ అనేకమంది సీనియర్ ఓటర్లు నాగేశ్వరరావు తో తమ అభిప్రాయాన్ని విస్పష్టంగా చెప్పుకున్నారు. నాగేశ్వరరావు కూడా వారితో ఏకీభవిస్తూ నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి. బృందావనంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగా మేలు జరిగేలా చూస్తాను, అన్ని విషయాలలో మీకు తోడునీడగా ఉండి సేవ చేస్తానంటూ వారి మనసులు గెలుచుకునేలా

సమాధానం ఇచ్చారు. మరోవైపు భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తున్నప్పుడు, ప్రణాళిక అద్భుతంగా ఉందంటూ అనేకమంది చంద్రబాబు విజనరీని మెచ్చుకున్నారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగేశ్వరరావు చెబుతుండగా మీరు ఇన్నిసార్లు చెప్పనవసరం లేదు, మేము ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం, ఈసారి మా మద్దతు కచ్చితంగా తెలుగుదేశం పార్టీకే అంటూ మహిళలు, యువకులు తమ మనసులోని మాటను నినాదాల రూపంలో బయటపెట్టారు.

రాష్ట్రంలో ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పరిపాలన, జగన్మోహన్ రెడ్డి చేతగాని నిర్ణయాలు, ప్రజలను దోచుకుంటున్న సంగతి, ప్రకృతి వనరులను మింగేస్తున్న వైనం, ఇంకా నిరుద్యోగుల కష్టాలు, ప్రభుత్వ ఉద్యోగుల పాట్లు, అభివృద్ధి లేని పాలన, అప్పుల కుంపట్లు ఇలా ప్రతి విషయం గురించి అందరికీ అర్థమయ్యేలా చెబుతున్నప్పుడు కాలనీవాసులు శ్రద్ధగా వింటూ, ఇదంతా నిజమే కదా అని చర్చించుకోవడం కనిపించింది. అంతకుముందు కాలనీలోకి వచ్చిన నాగేశ్వరరావుకు బ్రహ్మరథం పడుతూ, ఆయనపై పూల వర్షం కురిపిస్తూ డప్పుల సందళ్లు, పులి ఆటలు, పూలమాలలతో కాలనీలోకి తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్, గేరా నరేష్, పాలేటి కోటేశ్వరరావు, జంగాల రాఘవ, శీలం ప్రదీప్, శీలం ప్రకాష్, గణేష్ సిద్దు, దార్ల క్రాంతి రాజీవ్, గేరా పవన్, జంగాల సుమిత్, నూకతోటి పవన్, దాసరి అరవింద్, పానుగోటి పవన్, శీలం రాంబాబు, అనురాధ, ఈశ్వరమ్మ, ముప్పాళ్ళ పూజ, కట్టా మంగమ్మ, శీలం సందీప్, కళ్యాణ్ నాయకులు కండ్రా మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, ఉన్నం వీరాస్వామి, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, ముచ్చు వేణు, పులి నాగరాజు, భవనాసి వెంకటేశ్వర్లు, సవిడిబోయిన వెంకటకృష్ణ, మేడా మల్లికార్జున, కొత్తూరు వెంకట సుధాకర్, ముచ్చర్ల ఉమామహేశ్వరరావు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, అత్తంటి వరప్రసాద్, పీలా శ్రీనివాసులు, వడ్లమూడి చెంచు నారాయణ, ముప్పురపు వేణు చుంచు వేణు, గుమ్మా శివ, మచ్చ మనోహర్, నందికనమల లక్ష్మణరావు, దారం విజయకుమార్, షేక్ ఫాజిల్, ఎం పరిశుద్ధ రావు, ఫేక్ శాతాక్షి, నల్లూరి సూర్యనారాయణ, చల్లా మహేంద్ర, వీర రాంబాబు, వీర వెంకట్రావు, గొల్లప్రోలు కొండలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

వైకాపాను సాగనంపేందుకు ముహూర్తం ఫిక్స్

పెన్షన్ల పంపిణీపై అసత్యప్రచారం
రాజకీయం కోసమే ఆలస్యంగా పంపిణీ
యద్దనపూడి మండలంలో భారీ మెజార్టీ రావాలి
క్లస్టర్ల సమావేశంలో పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి

మార్టూరు, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో ఉందని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో యద్దనపూడి, మార్టూరు మండలాల క్లస్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నాయకులకు కార్యకర్తలకు ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల పెన్షన్ సకాలంలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాజకీయ కక్షా సాధింపులో భాగంగానే పెన్షన్లపై వైసీపీ రాజకీయం చేసిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజలందరూ ఏకమవుతున్నారన్నారు. మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాల నేతలు సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైంద న్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేక అరాచకంతో ఐదేళ్ల పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేందుకు ప్రజలంతా సిద్ధమయ్యార న్నారు. అన్ని వర్గాలను సమన్వయం చేసి ఐక్యంగా ముందుకు సాగాలని తెలుపునిచ్చారు. యద్దనపూడి మండలం భారీ మెజారిటీ వస్తుందన్నారు. అందరూ ఐక్యంగా పనిచేసే రికార్డులను బద్దలు చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం చంద్ర బాబును ముఖ్యమంత్రిగా చేయడం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు.

ప్రజల్లో ఉన్న చైతన్యాన్ని ఓటు హక్కుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం భవిష్యత్తు భరోసా లభిస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం చేపట్టనున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. పేదరికం లేని సమాజం కోసం, అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం చంద్రబాబు రూపకల్పన చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి వారి భవిష్యత్తుకు బాటలు వెయ్యా లన్నారు. వైసిపి దౌర్జన్యాలు అరాచకాలు తప్పుడు ప్రచారాలకు త్వరలో ముగింపు పడుతుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీకి ఓటమి ఖాయమన్నారు. జగన్మోహన్‌రెడ్డిని 45 రోజుల్లో ఇంటికి పంపేందుకు ముహూర్తం ప్రజలు నిర్ణయించారని తెలియజేశారు.

శ్రీగిరిలో వేడుకగా శ్రీవారి ఆస్థానం

ఒంగోలు, మేజర్న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన ఉత్సవమూర్తులకు భక్తులు భక్ష్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చ కులు వేదపండితులు శ్రీవారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహిం చారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారా యణ, రామాయణ పారాయణ, భగవద్గీత పారాయణ, భాగవత పారా యణ, భక్తి సంకీర్తల ఆలాపన జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మ కర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కాంగ్రెస్‌లోకి అజితారావు

వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం

వైపాలెం అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్న్యూస్: యర్రగొండ పాలెం తెలుగుదేశంపార్టీ నాయకు రాలు బూదాల అజితారావు కాంగ్రెస్ లోకి చేరారు. హైదరాబాద్‌లో పిసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధారెడ్డి ఆధ్వర్యంలో షర్మిల పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. అజితారావు 2014, 2019 ఎన్నికల్లో టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ క్రమంలో యర్రగొండపాలెం అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. దానికి షర్మిలారెడ్డి సుముఖత వ్యక్తం చేశారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం

గ్రీవెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డా. రాజ్యలక్ష్మీ

ఒంగోలు, మేజర్న్యూస్: ఆషా వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. రాజ్యలక్ష్మీ అన్నారు. బుధవారం ఆమె ఛాంబర్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అన్ని సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి. కల్పనా, జిల్లా పరిపాలన అధికారి గీతాంజలి, డాక్టర్ వాణిశ్రి, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, సుగుణమ్మ, డి.పి.హెచ్.యన్.ఓ., ప్రసన్న యన్.ఆర్.హెచ్.యమ్, ఏ.ఓ., ఆషా నోడల్ అధికారి రాజేశ్వరి, ఆషా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

మంచి పుస్తకం ఓ మంచి ప్రాణ స్నేహితుడితో సమానం

వెలిగండ్ల, మేజర్న్యూస్ : మంచి పుస్తకం ఓ మంచి ప్రాణ స్నేహితుడితో సమానమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవమును పురస్కరించుకొని వెలిగండ్ల మండలం మొగుళ్లూరు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సర్వశిక్ష అభియాన్ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకంపఠనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఈకార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కరాటే మాస్టర్ రాజేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డి విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షించాలి

నక్కా ఆనందబాబు డిమాండ్

చుండూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: దివంగత తెలుగుదేశం పార్టీ నాయకుడు గుదేటి బ్రహ్మారెడ్డి విగ్రహానికి నొప్పి పెట్టిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు డిమాండ్ చేశారు.మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు బ్రహ్మారెడ్డి విగ్రహానికి నిప్పు పెట్టారు. సంఘటన స్థలాన్ని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు బుధవారం పరిశీలించి,ఈ దుశ్చర్యను ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుదేటి బ్రహ్మారెడ్డి చనిపోయిన తర్వాత వారి జ్ఞాపకార్థం ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎప్పుడు లేని విధంగా ఇక్కడ సంఘ విద్రోహ శక్తులు పెట్రేగి పోతున్నారన్నారు.డెల్టా ప్రాంతం వేమూరు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండే నియోజకవర్గం, కక్షలు కార్పన్యాలు చాలా తక్కు వగా ఉంటాయన్నారు. ఏదైనా ఎన్నికలు అయ్యే వరకు, తర్వాత అందరూ కలిసి ఉండేవాళ్ళు.కానీ ఇక్కడ వైసిపి అధికారం లోనికి వచ్చిన తర్వాత ఈ సంఘ విద్రోహ శక్తులు పేట్రేగిపోతున్నాయ న్నారు. మనం ఎన్నికల ముంగిట ఉన్నాం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంది. విగ్రహాలన్నిటికీ కూడా ముసుగులు వేయడం జరిగింది.కానీ బ్రహ్మారెడ్డి విగ్రహానికి పెట్రోల్‌పోసి నిప్పంటిం చడం జరిగింది. ఈ సందర్భంగా నేను పోలీసుల ను ఒకటే కోరుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలి. వేమూరు నియోజకవర్గంలో దండు పాళ్యం బ్యాచ్ దిగింది. ఎవడెవడు ఇక్కడ తిరు గుతున్నాడు కూడా అర్థం కాకుండా ఉందన్నారు. గత ఐదు ఆరు నెలలుగా వేమూరు నియోజక వర్గంలో అనేక సంఘటనలు జరిగాయన్నారు. కొల్లూరు మండలంలో యువకుల మధ్య జరిగిన గొడవని కులాల మధ్య కుంపట్లు పెట్టి చాలా దూరం తీసుకెళ్లారు. క్రాపలో గడ్డివాము లు తగలబెట్టారు. ఇక్కడ వైసిపి తరపున ఎమ్మెల్యేగా నిలబడుతున్నటువంటి అభ్యర్థి భట్టిప్రోలు ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లి దౌర్జన్యం చేసి విలేకరి మీద దాడి చేసి సెల్‌ఫోన్ లాక్కున్న పరిస్థితిజరిగిందన్నారు. ఎన్నారైలను బెదిరిస్తు న్నారు. మీరు ఇక్కడికి వచ్చి ఓటు వేసి ఎలా వెళ్తారో చూస్తామనటం సబబు కాదన్నారు. వేమూరు నియోజకవర్గం పుట్టిన తర్వాత ఇటు వంటి సంఘటనలు ఎప్పుడు జరగలా ఇటు వంటి వాతావరణం ఎప్పుడు మన నియోజక వర్గంలో లేదన్నారు. చాలా శాంతికా ముఖంగా ఉన్న నియోజకవర్గం.రైతులు,కౌలు రైతుల మధ్య గొడవలు పెడుతున్నారు. యానా దులను రెచ్చగొట్టి ఎలుకలు మీరు పట్టవద్దు, వాళ్లే పట్టుకుంటారని మాట్లాడుతున్నారన్నారు. అసలు ఎందుకు ఈవిధంగా సృష్టిస్తున్నారు అర్థం కాకుండా ఉంది.నేను పోలీస్‌శాఖను ఒకటే కోరుతున్నాను మీరు మాత్రం అప్రమత్తంగా ఉండాలి.

ఇంకా రాబోయే రోజుల్లో మరెన్నో సంఘటనలు జరగవచ్చు.నేను మా నాయకుల్ని ఒకటే కోరుతున్న ఎలక్షన్ అయ్యేంతవరకు సంయమనం పాటించండి. ఈ దుశ్చర్యకు కారకులైనటువంటి దుండగులను,అంటే వైసీపీ నాయకులు కార్యకర్తలు మాత్రమే ఈ పని చేస్తారని ఆనందబాబు అన్నారు. ఎవరైనా సరే దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరుతున్నానని ఆయన తెలిపారు. ఆనంద బాబు వెంటపలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి అర్బన్ క్రూయిజర్ టైజర్

ఒంగోలు, మేజర్న్యూస్ : టొయోటా కిర్లోస్కర్ మోటర్ మార్కెట్‌లోకి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్‌ను విడుదల చేసింది. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ స్టైల్, అధునాతన ఫీచర్‌లు, పవర్ ప్యాక్డ్ పనితీరును సజావుగా మిళితం చేస్తుంది. రూ. 11,000 టోకెన్ మొత్తంతో బుకింగ్‌లు ప్రారంభం కాగా మే నుండి డెలివరీలు ప్రారంభం కాను న్నాయి. పూర్తి సరికొత్త అర్బన్ క్రూయిజర్ టైజర్ 1.0 ఎల్ టర్బో, 1.2 ఎల్ పెట్రోల్, ఈ-సిఎన్‌జి ఎంపికల్లో అందు బాటులో ఉంది. 1.0ఎల్ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో అందుబాటులో ఉంది. తద్వారా పవర్ పెర్ఫార్మెన్స్ ప్రాధాన్యతలు రెండింటికీ ప్రాధాన్యత ఇచ్చే కస్టమర్‌లకు వైవిధ్యమైన ఎంపికను అందిస్తుంది. 1.2ఎల్ పెట్రోల్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, ఇంటెలిజెంట్ గేర్ షిఫ్ట్ (ఐజిఎస్)లో వస్తుంది, 1.2ఈ-సిఎన్‌జి 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్‌లో లభిస్తుంది. వాహన ప్రారంభోత్సవంలో టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఎండి, సీఈఓ, టొయోటా మోటర్ కార్పొరేషన్ (టిఎంసీ) రీజినల్ సీఈఓ మసకాజు యోషిమురా, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ టికెఎం, లెక్సస్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తదాషి అసజుమా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ బత్తుల రంగనాయకులు రాజీనామా

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతి సచి వాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న బత్తుల రంగ నాయకులు బుధవారం సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీని కలిసి తన వాలంటీర్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయటం జరిగినది. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు కృషి కొరకు స్వచ్ఛందంగా వాలంటరీ పదవికి రాజీనామా చేశారని తెలియజేశారు. నేడు నందనవనం గ్రామంలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్ర నరసింహారెడ్డికి మద్దతుగా తెలుగుదేశం పార్టీలో సర్పంచ్, వార్డు సభ్యులు వాలంటీర్లు చేరనున్నారు.

చుండూరు మండలంలో సమీక్ష సమావేశం

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: చుండూరు మండలంలోని చుండూరు,అంబేద్కర్ నగర్, మున్నంగివారి పాలెం గ్రామాల వారిగా,క్లస్టర్ వైజ్ గా సమీక్ష సమా వేశాలను మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబునిర్వహించారు. బుధవారం సాయం త్రం చుండూరు, అంబేద్కర్ నగర్,మున్నంగి వారి పాలెం గ్రామం లోని క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించి రాబోయే ఎలక్షన్లలో బూత్ వైస్ గానిర్వహించాల్సిన కార్యక్రమం ల గురించి చర్చించి, నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశంను మాజీ మంత్రి ఆనంద బాబు చేశారు.ఈ కార్యక్రమంలోమండల పరిధి లోని నాయకులు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బూదాల అజితరావు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా.. యర్రగొండపాలెం రాజకీయం మాత్రం రంగులు మార్చుకొంటోంది. రాజకీయ ముఖ చిత్రాన్ని నిసిగ్గుగా రాత్రికి రాత్రే రంగులు మార్చుకొంటోన్న తీరును చూసి ఉసురవెల్లి సైతం సిగ్గుతో తలవంచుకోనేటట్లుగా ఉందనే అభిప్రాయం అయితే పొలిటికల్ సర్కిల్‌లో వాడి వేడిగా ఊపందుకొంది. గతంలో ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి రెండుసార్లు తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి పరాజయం పాలైన బూదాల అజితరావు కాంగ్రెస్ పార్టీలోకి బుధవారం వైఎస్ షర్మిల సమక్షంలో రంగ ప్రవేశం చేశారు. ఆమెకు షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అలాగే వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బూదాల అజితరావు మార్పుతో యర్రగొండపాలెం నియోజకవర్గంలో అనూహ్య మార్పులు జరగనున్నాయి. యర్రగొండపాలెం అసెంబ్లీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా బూదాల అజితరావు రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయారు మూడవసారి ఆమె నుకాదని కొత్త వ్యక్తి గూడూరి ఎరిక్షన్ బాబుని పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది.అలాగే యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ని కాదని కొత్త వ్యక్తి తాటిపర్తి చంద్రశేఖర్‌కి వైసీపీ పార్టీ అభ్యర్థిగా నిర్ణయించింది.వీరు నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలు, నాయకులను కలుస్తూ సహకారం కోరుతున్నారు. ఒక్కసారిగా బూదాల అజితరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఏ పార్టీకి ఎంత నష్టం జరిగిపోతుందో అని చర్చ మొదలైంది.

జోరుగా సాగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం

రేపల్లె, మేజర్‌న్యూస్: పేటేరులో మోపిదేవి, ఈపూరిలకు ఘన స్వాగతం పలికిన ప్రజలుఅడుగడుగున మహిళల హారతులు రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయుధాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు, నియోజకవర్గ పరిశీలకులు గాదె మధుసూదన్ రెడ్డి, ఎన్నికల అబ్జర్వర్ అడపా శేషు, మాజీ శాసనసభ్యులు దేవినేని మల్లికార్జున రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్, పేటేరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్, వైస్ ఎంపీపీ రావు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో బుధవారం పేటేరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. తొలుత గుండెపాటమ్మ తల్లి అమ్మవారి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. పేటేరు ఒకటవ వార్డు నేతన్నల బజారు నుండి ప్రారంభమైన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు నాయకులకు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. చేనేత బజారు నుండి ఇందిరా కాలనీ, ఆంజనేయ స్వామి కాలనీ, శ్రామిక నగర్, గౌడ పాలెం, ఆరేపల్లి బజార్, గుంటూరు వారి పాలెం, యాదవుపాలెం, వాకా వారి బజారు, తూర్పు మాలపల్లి తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఇలాంటి తరుణంలో వాలంటరీల సేవలను గుర్తించకుండా ప్రతిపక్ష పార్టీలు బురద జల్లుతూ విధుల నుంచి తప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని విమర్శించారు. ఇంటికి వెళ్లి అవ్వ తాతలకు పింఛన్లు అందించే వాలంటరీల పట్ల చంద్రబాబు నాయుడు ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ వాలంటీర్లను సేవలు ఆపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా అవ్వ తాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి కారణం చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పింఛన్‌దారులు ఆందోళన పడొద్దు: కమిషనర్ శ్రీనివాసరావు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావును మాట్లాడుతూ పెన్షన్ దారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా ఈసీ ఆదేశాల ప్రకారం వాలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయ సిబ్బంది ద్వారా ఈరోజు మధ్యాహ్నము రెండు తర్వాత నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని గిద్దలూరు నగర పంచాయతీల గల ప్రతి ఒక్క సచివాలయం దగ్గర టెంట్లను మరియు మంచినీటిని కుర్చీలను కూడా ఏర్పాటు చేశామని పెన్షన్ దారులు ఆందోళన చెంది ఒకేసారి రావనవసరం లేదని సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా పింఛన్ అందిస్తారని ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా సచివాలయాలలో సిబ్బంది ఉదయం 6 నుంచి పింఛన్లు పంచడానికి అందుబాటులో ఉంటారని కచ్చితంగా అందరికీ పింఛన్ పంపిణీ చేసిన తర్వాతే రాత్రి ఇంటికి వెళ్తారని అందని వారికి కూడా సచివాలయ సిబ్బంది కచ్చితంగా అందిస్తారని, పాముల పల్లె ,మొడం పల్లె, కొండ పేట నగర పంచాయతీకి దూరంగా ఉన్న వృద్దులు సచివాలయం దగ్గరికి రానవసరం లేదని వారికి మా సచివాల సిబ్బంది నేరుగా ఇంటి దగ్గరికి వచ్చి అందిస్తారని అదేవిధంగా సచివాల సిబ్బందికి ముఖ్య విజ్ఞప్తి ఏమనగా క్రమశిక్షణతో బాధ్యతతో లబ్ధి దారులకు పెన్షన్ కోసం ఓర్పుగా సమాధానం చెబుతూ పెన్షన్ ఇవ్వాలని, 80 సంవత్సరములు దాటిన వితంతు పెన్షన్ తీసుకునే వారు, మానసిక వికలాంగులు వీల్ చైర్ వికలాంగులు, సైనిక్ వెల్ఫేర్ మరియు మంచంలో ఉండే వాళ్లు పింఛన్ దారులకు వారికి ఇంటి వద్దకే సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం జరుగునని , ఒక వేళ పెన్షన్ అందని వారికి కూడా పెన్షన్ అందిస్తామని తెలియజేశారు.

సైకో జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం: డాక్టర్ లలిత్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: సైకో జగన్ ప్రభుత్వాని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, దర్శి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులోని పి.టి.ఎస్ కళ్యాణ మండపం నందు ముండ్లమూరు మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లలిత్ సాగర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 99శాతం ఇచ్చిన హామీలను పరిష్కరించానని అబ్దాలు చెబుతుండని అన్నారు. మధ్య పానం నిషేధం చేశాడా, పోలవరం పూర్తి చేశాడా, రాజధాని ఏర్పాటు చేశాడా, పి.ఆర్.సి రద్దు చేశాడా అని ఆయన ప్రశ్నించారు. మరో మారు ప్రజలు నుమోసం చేసేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని అన్నారు. ఆయన మాటలను నమ్మే పరిస్థితులు లో ప్రజలు లేరని అన్నారు. సొంత తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్ రాష్ట్రం లోని మహిళకు ఏమి న్యాయం చేస్తారని అన్నారు. సొంత బాబాయ్ ని చంపిన వారి పై ఐదు ఏళ్ళ నుండి చర్యలు ఎందుకు తీసుకోలేదని అన్నారు. పాల్గొన్న ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్ మాట్లాడుతూ గురువారం జరగబోయే ఎన్నికల ప్రచార ప్రారంభ కార్యక్రమమహోత్సవం నకు మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ ఎంపిపి మండలపు వెంకట్రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, రాష్ట్ర ఎస్. సి సెల్ అధికార ప్రతినిధి తాతపూడి తెల్లయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి వరగాని పాల్, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ వైసీపీ ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం: తాటిపర్తి చంద్రశేఖర్

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గత ఐదేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మనమందరము లబ్ధి పొందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీనికి ఘనవిజయం తెచ్చి పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అవసరం ఎంతైనా ఉందని యర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని మన ఊరికి చంద్ర శేఖర్ అన్న కార్యక్రమంలో భాగంగా చింతల తుమ్మల బైలుచిన్నారుట్ల, చిన్న దోర్నాల, చిన్న గుడిపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కు అందిస్తున్న నవరత్నాల పథకాలను గురించి వివరించారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్ళీ మనమే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకునేందుకు అందరు సహకరించాలని తెలిపారు. రానున్న ఎన్నికలలో తమ ప్రభుత్వం అధికారంలోనికి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు చేశారు. గిరిజన గూడెంలో గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు చంద్రశేఖర్ కు ఎమ్మెల్యే ఓటు వేయాలని గిరిజనులు కోరారు గిరిజనులు ఘన స్వాగతం పలికారు అలాగే ఎంపీ ఓటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి గిరిజన గ్రామాలలో పక్కా భవనాల నిర్మాణం కొరకు కృషి చేస్తానన్నారు. గిరిజన గ్రామాలలో పక్కా గృహాల కొరకు ఆర్జిటి సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆ నిర్మాణాలను స్థానిక అటవీ శాఖ అధికారులు అడ్డగించడం జరిగిందని వారి అడ్డంకుల వలన అవి నిర్మాణం కొనసాగక శాశ్వత గృహాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుచున్నామని చంద్రశేఖర్ దృష్టికి తీసుకురాగా ఆయన వారికి వివరిస్తూ ఇప్పటికే పలు గిరిజన గ్రామాల నుండి ఈ సమస్య తమ దృష్టికి తీసుకురా వడం జరిగిందని ఈ సమస్యను గుర్తించిన వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఈ గృహాలు మంజూరు గమనించి వీరికి వెంటనే కట్టుకునే విధంగా జీవోలను జారీ సైతం చేయించడం జరిగిందని కనుక ప్రతి ఒక్కరూ తమ గృహాలను సంస్త ద్వారా నిర్మించుకోవాలని ఆయన స్థానికులకు తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, ఎంపీపీ గుమ్మ పద్మజా ఎల్లేష్, చింతల పంచాయతీ సర్పంచ్ ఎంపీటీసీ ఆవులయ్య, దోర్నాల ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మాజీ ఎంపీపీ అమిరెడ్డి రామిరెడ్డి, నాయకులు ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నా వెంకటేశ్వర్ రెడ్డి, ఎక్కంటి మల్లారెడ్డి, లింగారెడ్డి రామారావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న హనిమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: అద్దంకి వైసిపి ఇన్చార్జి హనీమీ రెడ్డిమండలంలోని కుందుర్తి గ్రామానికి చెందిన విప్పల వెంకటరెడ్డి కుమార్తెరమాదేవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన కాశీ మల్ల రామకృష్ణ నిన్న మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కారసాని కోటిరెడ్డి శివారెడ్డి నాగు బో తు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేసుకోవచ్చు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రజలు తమకున్న ఓటును నిర్భయంగా వేసుకోవచ్చని ఎస్సై ఎం వెంకట శివకుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గవిని వారిపాలెం గ్రామంలో డీఎస్పీ బి ప్రసాద్ సూచనల మేరకు గ్రామీణ సీఐ ఎస్ సత్యనారాయణ ఉత్తర్వుల మేరకు ఎస్సై ఎం వెంకట శివకుమార్ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి, ఎటువంటి గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా పోలీసు బలగాలు ప్రజలకు అండగా ఉంటాయని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

కరణం వెంకటేష్‌చే క్రికెట్ టోర్నమెంట్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు కిట్టీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. స్థానిక 24వ వార్డులోని దండుబాట రోడ్డులోఉన్న జాలమ్మ గుడిలో బుధవారం కిట్టీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ క్రీడా నైపుణ్యంతో క్రీడాకారు లందరూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశాది గోపిరెడ్డి, శేఖర్ రెడ్డి, రాజు ప్రసాద్‌రెడ్డి, మరపాల శ్రీనివాసరెడ్డి, సవనం రామస్వామిరెడ్డి, పెద్దపాల సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, కోడూరి ప్రసాద్ రెడ్డి, ఈసర్ల బుజ్జి, మల్లెల లలితారాజశేఖర్, గోలి గంగాధర్, యాతం సునీల్ తదితర నాయకులున్నారు.

కూటమి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలి

- సంతనూతలపాడు ఎన్డీయే కూటమి ఆత్మీయ సమావేశంలో నేతల పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతనూతల పాడు నియోజకవర్గ టీడీపీ కార్యాల యంలో టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల కూటమి సమావేశాన్ని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, నియోజకవర్గ జనసేన సమన్వ యకర్త కందుకూరి బాబు నిర్వహిం చారు. ఈ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎన్‌డిఎ అధికారంలోకి రావాలని నాయకులను కోరారు. కూటమి సభ్యులు మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో బి.ఎన్.విజయ్ కుమార్‌ని, బాపట్ల పార్లమెంట్ కూటమి అభ్యర్థి తేనెటి కృష్ణ ప్రసాద్‌ని అఖండ మెజారిటీతో గెలిపించవల్సిన అవసరం మనందరిపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, బీజేపీ రాష్ట్ర ఎక్సక్యూటివ్ మెంబర్ ఎస్సి మొచ్చ బత్తుల ఆనంద్, ఎస్.ఎన్.పాడు మండల జనసేన అధ్యక్షులు ముద్రగడ్డ ఫణింద్ర, మద్దిపాడు మండల జనసేన అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, చీమకుర్తి మండల జనసేన అధ్యక్షులు పల్లపు శివ, ఎన్.జి.పాడు మండల జనసేన అధ్యక్షులు భూపతి మురళి, పెంట్యాల కోటి, చీమకుర్తి టౌన్ బీజేపీ అధ్యక్షులు బొడ్డు శంకర్, చీమకుర్తి మండల బీజేపీ అధ్యక్షులు బొడ్డపాటి వెంకటేశ్వర్లు, ఎన్.ఎన్.పాడు బీజేపీ నాయకులు టీ.శ్రీనివాసరావు, మద్దిపాడు మండల బీజేపీ అధ్యక్షులు చెన్నుపల్లి వెంకట రమణ, కొత్త భారత్, డి.శ్రీనివాస్, కొనిజెటి ధనుష్, ఇంకొల్లు శ్రీమన్నారాయణ, జనసేన కో ఆర్డినేటర్ సంశెట్టి మోహన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

6వ రోజు ఇంటింటి ప్రచారంలో ముత్తుముల సతీమణి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల 6వ రోజు బుధవారం గిద్దలూరు పట్టణంలోని 8, 10 వార్డులలో పర్యటించి మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో అశోక్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే తమకు అవకాశం కల్పిస్తే గిద్దలూరు నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని, గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం తమ బాధ్యత అని తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ తమకు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16వ వార్డు ఎన్నికల ప్రచారంలో కల్పనా రెడ్డి, సోదరి పద్మావతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డిని గెలిపించాలని సతీమణి కల్పనా రెడ్డి,సోదరి పద్మావతి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గిద్దలూరు టౌన్ 16వ వార్డులో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో కల్పనా రెడ్డి,సోదరి పద్మావతికి గిద్దలూరు మునిసిపల్ వైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం

పలికారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన జగనన్న గెలుపే లక్ష్యంగా నిత్యం గిద్దలూరు నగర పంచాయితీలో వైసీపీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, సోదరి పద్మావతి, కుటుంబ సభ్యులు ప్రతి గడపకు ప్రచారం చేశారు. బడుగు, బలహీన వర్గాలు, పేదల జీవితాలు మెరుగుపడేలా ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని కల్పనా రెడ్డి అన్నారు. అనంతరం ఈ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక మార్పులు సంస్కరణలకు ముఖ్య మంత్రి జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. ప్రజా సంకల్పయాత్రలో అన్ని వర్గాలను పలకరించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక 'నవరత్నాలతో' పేద, మధ్య తరగతి వర్గాలకు అండగా నిలిచారు. పేదల కన్నీళ్లు తుడిచి సీఎం జగన్ వారి గుండెల్లో నిలిచారు.జగనన్న పరిపాలనలో అన్ని వర్గాలు, కులాలు, ప్రతి ఒక్కరికి మంచి జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త కుందూరు నాగార్జున రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గిద్దలూరు పట్టణంలోని 16వ వార్డుల్లో కల్పనా రెడ్డి, సోదరి పద్మావతి పర్యటించారు. ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వంకు అండగా ఉండాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ, మండల పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్ల, కో ఆప్షన్ సభ్యులు అన్ని వార్డుల నాయకులు, జేసీయస్ కన్వీనర్‌లు, మహిళా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్పు కోరుకుంటున్న ప్రజలు

- ఎన్నికల ప్రచారంలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని సిఎస్ పురం రోడ్డులోని దర్గా వద్ద నుంచి పాత స్టేట్ బ్యాంక్ వరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడాలన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నేతలు, బొల్లా నరసింహారావు, కొండిశెట్టి రమణయ్య, యస్. కె సందాని బాష, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, డి.వి మనోహర్, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, మన్నం రమణయ్య, ఖాదర్ బాషా, దేవరపు మాల్యాద్రి, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేలం కేంద్రం పరిశీలన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొగాకు బోర్డ్ వేలం కేంద్రానికి విచ్చేసిన పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు విచ్చేసి ముందుగా వేలాన్ని పరిశీలించారు. తదుపరి రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ మార్కెట్ అనుగుణంగా గ్రేడింగ్ చేసి పొగాకు బేళ్లను వేళానికి తీసుకొని రావాలని కోరినారు. అలాగే కంపెనీ ట్రేడర్స్‌తో మాట్లాడి సరైన ధరలతో, అన్ని రకాల గ్రేడ్లను కొనుగోలు చేయాలని కోరారు. రైతులందరూ పొగాకు బేళ్ళలో అన్య పదార్థాలను లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, పొగాకు బేళ్ళలో న్యూస్ పేపర్‌ను వాడరాదు, సాఫ్ట్ హిట్ లేకుండా వేలానికి బెళ్లు తెచ్చుకోవాలని కోరారు. రైతులందరూ శీతల గిడ్డంగులులో ఉన్న బేళ్ళ వివరాలను, శీతల గిడ్డంగులు నుంచి బయటికి తీసి వేలం కేంద్రంలో పెట్టిన బేళ్లు వివరాలను సంబంధిత బోర్డు వారికి తెలియపరచాలన్నారు. రైతులు ఎవరు అనధికారికంగా పొగాకు అమ్మరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు వేలం కేంద్రానికి బేళ్లు తీసుకువచ్చిన టంగుటూరు, సాదువారిపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామస్తులు జి.సిద్ధరాజు, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్, టంగుటూరు రైతు అధ్యక్షులు పోతుల నరసింహారావు, బోర్డు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

ఎన్‌సిసి ఆఫీసర్‌గా గొర్ల గోపినాధ్

చీరాల, మేజర్‌న్యూస్: గుంటూరు 23 ఎన్‌సిసి బెటాలియన్ ధర్డ్(ఎన్‌సిసి) ఆఫీసర్‌గా గొర్ల గోపినాధ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జీనా జేవియర్ అనందం వ్యక్తం చేశారు. స్థానిక ప్రైవేట్ స్కూల్లో బుధవారం ఎన్‌సిసి ఆఫీసర్‌గా ఎంపికైన గొర్ల గోపినాధ్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గొర్ల గోపీనాధ్‌ను ప్రిన్సిపాల్ జీనా జేవియర్‌తో పాటు కరస్పాండెంట్ ఎల్వాట్రిసా, వైస్ ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరి, ఆర్‌డి ధనుంజయ్, ఉపాధ్యాయులు సిబ్బంది గొర్ల గోపీనాధ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ విజయ నిర్మల, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు దర్శికి టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రాక

- ఘనంగా స్వాగతంకు సన్నాహాలు చేస్తున్న టిడిపి జనసేన శ్రేణులు

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం సాయంత్రం నాలుగు గంటలకు దర్శిలో ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట నుండి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత సింగరకొండలో పూజ కార్యక్రమం లో పాల్గొంటారు.అనంతరం దర్శి నియోజకవర్గంలో ప్రచారానికి రానున్నారు. సాయంత్రం మూడు గంటలకు శంకరాపురం నుండి డాక్టర్ లక్ష్మి ర్యాలీ ప్రారంభమవుతుంది. నాలుగు గంటలకు పులిపాడు చేరుకొని అక్కడి నుండి దర్శికి బయలుదేరి పట్టణంలో భారీ ర్యాలీ సన్నాహక ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. గొట్టిపాటి లక్ష్మి రాక సందర్భంగా దర్శి నియోజకవర్గంలో ఊరు రా స్వాగతద్వారలు ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ర్యాలీగా బయలుదేరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణంలో నాలుగు గంటలకు ర్యాలీ నిర్వహించి, భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభలో దర్శి టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీతో పాటు ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగంటి శ్రీనివాసరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి జిల్లా నాయకులు సీనియర్ నేతలు గొట్టిపాటి రవికుమార్, దామరచర్ల జనార్ధన్, స్థానిక సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి టిడిపి ఇన్చార్జ్ గోరంట్ల రవికుమార్, నగరపాలక చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, కొండపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్, దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు బోటుకు రమేష్ బాబు, గరికపాటి వెంకట్ దర్శి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు.

నవోదయ పరిక్ష ఫలితాల్లో 2 సీట్లు

- కృషి,పట్టుదల,సరైన బోధన మా విజయ కేతనం

పొదిలి, మేజర్ న్యూస్: నవోదయ కోచింగ్ ప్రారంభంలోనే విజయం సాధించిన గీతాంజలి నవోదయ కోచింగ్ సెంటర్. ఆనందం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు ప్రకాశంజిల్లా పొదిలి పట్టణంలోని గీతాంజలి నవోదయ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన తొలి బ్యాచ్ లోనే 2సిట్లు సాధించినట్లు యాజమాన్యం ప్రకటించింది. అతితక్కువ ఫిజుతో అత్యాధునిక బోధన పద్ధతిలో పిల్లలను విజయ లక్ష్యం వైపు ప్రయణింప చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.సిట్లు సాధించిన విద్యార్థులందరికీ, బోధన సిబ్బందికి,అభినందనలు తెలియజేస్తు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపిన గీతాంజలి హైస్కూల్ డైరెక్టర్స్ కె.భాగ్యలక్ష్మి, దుర్గా ప్రసాద్.

నేడు చెవిరెడ్డి, దద్దాల సమావేశాన్ని విజయవంతం చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో గురువారం నిర్వహించనున్న వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొను ఆత్మీయ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు తెలిపారు. బుధవారం సమావేశం నిర్వహించనున్న స్థానిక డిజిపేట రహదారిలోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం సిఎస్ పురం చెరువుకట్ట వద్ద నుండి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు సమావేశానికి అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణతో పాటు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ వైర్మన్ చింతలచేరువు సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొంటారని మండలంలోని వైసిపి శ్రేణులు భారీగా తరలిరావాలని అన్నారు. స్థలపరిశీలన చేసిన వారిలో మండల వైసీపీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మండల జెనియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్),యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య,జిల్లాసర్పంచుల సంఘం కార్యదర్శి బొట్లాచిరంజీవి పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాసర్ రెడ్డిని పరామర్శించిన హనిమిరెడ్డి

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఇప్పల చిన్న నాసర్ రెడ్డిని బుధవారం అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమి రెడ్డి పరామర్శించారు. వీరి వెంట స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు.

ఆమంచికి వాడరేవు గ్రామస్తులు మద్దతు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్లపల్లిలోని ఆమంచి నివాసం నందు వాడరేవు గ్రామం పెద్ద పరప నుండి భారీ సంఖ్యలో యువకులు, మహిళలు, పెద్దలు చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్‌ని బుధవారం మర్యాదపూర్వకంగా కలసి వారి మద్దతు

తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 వైసీపీ ఎమ్మెల్యే టికెట్ ఆమంచి కృష్ణ మోహన్‌కే కేటాయించాలని కోరారు. చీరాల అభివృద్ధి చేసిన ఆమంచికే మా మద్దతు అని వాడరేవు అభివృద్ధికి ఆమంచి చాలా కృషి చేశారని స్థానిక సమస్యలు తెలిసిన ఆమంచిని గెలిపించుకుంటేనే వాడరేవు ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆమంచి తోనే మేము పయనిస్తామని వారు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు కొన్ని సమస్యలు ఆమంచి దృష్టికి తీసుకొచ్చారు. దానికి ఆమంచి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మల్లె తేజ, చోడిపిల్లి శ్యామ్, సూరడా నవీన్, గారికిన యాకోబు, చేపల నయమను, చాపల ప్రసాద్, గారికిన కళ్యాణ్, అర్జీలి లబెన్, కొడు రాజు, ఓసిపిల్లి దుర్గా, బొందు పోలేరు మరియు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

- విగ్రహ ప్రతిష్ఠలో పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉగ్ర తనయుడు జయ సింహారెడ్డి

పామూరు, మేజర్ న్యూస్ : మండలంలోని మోపాడు బంగ్లా వద్ద శ్రీరాములవారి దేవస్థానం వద్ద ధ్వజ స్తంభారోహణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం జరిగిన విగ్రహ

ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు ముక్కు జయ సింహారెడ్డి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రో చరణాల నడుమ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, దేవరపు మాల్యాద్రి చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, మార్నేని రామకృష్ణ, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు టిడిపి సూపర్ సిక్స్ పథకాలు

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అందజేస్తుందని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య గుర్తు చేశారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా

బుధవారం మండలం లోని ఈపూరుపాలెం గ్రామంలో ఎంఎం కొండయ్య ఉమ్మడి కూటమి నాయకులతో కలిసి గాంధీ పార్కు ఏరియా, కుమ్మరిగారి వీధి, ముస్లిం ఏరియా, పాత సినిమా వీధి తదితర ప్రాంతాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య బీసీ డిక్లరేషన్ ద్వారా అమలయ్యే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, గుర్రం వెంకటేశ్వర్లు, గుద్దంటి చంద్రమౌళి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ విజయంలో భాగస్వాములమవుతాం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం లో మేము కూడా భాగస్వాములం అవుతామని డాక్టర్ బాబురావు మరియు సలగల దేవదానం తదితరులు అన్నారు. స్థానిక ఉడ్‌నగర్‌లో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును డాక్టర్ బాబురావు, సలగల దేవదానం తదితరులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ విజయంలో తమ వంతు పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజికి ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పురి శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మునగ నూరి రామకృష్ణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎం.రమణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, జిల్లా మేధో కమిటీ మెంబర్ రెడ్డి మల్లారెడ్డి, సీనియర్ బీజేపీ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ మరాఠా వీరుడు చత్రపతి శివాజి సేవ భావం పరిపాలన దక్షత నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని అభివృధి చెందాలని దేశ అభివృద్ధికి ఎంతో పాటు పడాలని కోరడం జరిగింది.

రూ.12,23,000 నగదు పోలీసులు స్వాధీనం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడు మన్నేటి కోట అడ్డ రోడ్డు 16వ నెంబర్ జాతీయ రహదారి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో భాగంగా ఒంగోలు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న ఏపీఎస్ ఆర్టీసీ సెమీ లగ్జరీ

బస్సులో రూ.12,23000ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్.ఐ ఎ.బాజిరెడ్డి బుధవారం తెలిపారు. కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి వద్ద ఉన్న నగదును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలకు ఎవరైనా అక్రమంగా నగదును తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

అంబాపురం శివాలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : కొనకన మిట్ల మండలం అంబాపురం అంబ బాల సుందరిదేవి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు మంగళవారం రాత్రి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. బుధవారం ఉదయం ఆలయం వద్దకు వెళ్లిన కొందరు ఆలయ వెనక భాగమున బండరాల్లను తొలగించి, తవ్వకాలు జరిగినట్లు గమనించారు.

పురాతన ఆలయం కావటంతో గుప్త నిధుల కోసమే దుండగులు తవ్వకాలు చేసినట్లు గ్రామస్తులు అంటున్నారు. తవ్వ కాలకు ముందుగా ఆలయ పరిసరాలను రెండు రోజుల పాటు దుండగులు పరిశీలించి వెళ్ళి ఉండవచ్చునని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన పై గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

బిఎన్ దృష్టికి గ్రామాల్లోని సమస్యలు

మద్దిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో బుధవారం బిసి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వడ్డెర నాయకులు,

కాలనీవాసులు తమ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని సంతనూతలపాడు నియోజకవర్గ టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో బిసి వడ్డెర వర్గానికి చెందిన వడ్డెర నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి బి.ఎన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వడ్డెరపాలెంలో మంచి నీరు, రోడ్లు, వీధి లైట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. వారి ఆవేదనపై వెంటనే స్పందించిన బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి అనేది కనుచూపులో కానరానిది ఒక దొడ్డవరం కాదు, రాష్ట్రం మొత్తాన్ని అంధకారంలోకి తోసింది వైయస్సార్సీపి ప్రభుత్వం అన్నారు.

మామద్దతు ఇంటూరి నాగేశ్వరావుకే

- ఎంఆర్పిఎస్,ఎంఎస్పి

కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును ఎంఆర్పిఎస్ నాయకులు కలసి తమ మద్దతును తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డిఏ కూటమికి మద్దతు తెలిపిన ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలిపారు. మాస్కులు లేవని అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను మానసిక రోగిగా ముద్ర వేసి ప్రాణాలు తీసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని ఐదేళ్ల వైసిపి పాలనలో లెక్కలేనంతమంది దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయి. అలాంటి దుర్మార్గుడికి మరోసారి ఓటు వేయాలా అని ప్రశ్నించారు. నాటి టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రుణాలు, కార్లు అందించాం. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, డప్పు కళాకారులకు పింఛన్లు, చంద్రన్న కానుక, చంద్రన్న భీమా ఇవన్నీ ఎందుకు ఎత్తేశారో పేదవాళ్లకు జగన్ సమాధానం చెప్పి తీరాలి అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అంతకుముందు దళితుల కోసం అమలవుతున్న ఎన్నో పథకాలను నిలిపివేసి కక్ష సాధిస్తున్నారని తెలిపారు. పింఛన్ల పంపిణీ విషయంలో వైసిపి చేస్తున్నదంతా విష ప్రచారమేనని రాష్ట్రంలో 60 లక్షల మంది పింఛన్దారులకు 15 వేల మంది సచివాలయ ఉద్యోగులు ఒకటి రెండు గంటల్లో డబ్బులు ఇవ్వచ్చు. అసలు రాష్ట్రం దగ్గర డబ్బులే లేవు ఆ ఏడుపు వినిపించకుండా చంద్రబాబుపై విషం చిమ్మాలని చూసినా జనం నమ్మలేదు అన్నారు. ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం అన్నారు.

మాదిగలకు రిజర్వేషన్ విషయంలో జగన్మోహన్ రెడ్డి మాకు న్యాయం చేయలేదు. మా సమస్య చెప్పుకుందామన్నా కనీసం అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబు మాకు న్యాయం చేస్తామని మాటిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నాలుగేళ్లలోనే 22 వేల మందికి ఉద్యోగ అవకాశాలు మాకు కల్పించు పుణ్యం కట్టుకున్నారు అని తెలిపారు. మాదిగలకు న్యాయం చేయగలిగేది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే అని ఈసారి ఎన్నికలకు ముందు, మీ బిడ్డలను, వారి భవిష్యత్తును, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని మాదిగ బిడ్డలను కోరుతున్నాము అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ, ఎంఎస్పి నాయకులు రావినూతల ముత్తు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉలవపాడు మండల అధ్యక్షులు రావినూతల ఐజాక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పున్నేపల్లి శ్రీనివాసులు, జంగిలి లెనిన్ మాదిగ, గౌడపేరు బాలు, చేవూరు శ్రీను, చదలవాడ శ్రీనాథ్, బాబురావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం అవ్వ-తాతలు పడిగాపులు

- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్ - ఎంపీడీవో చెప్పిన పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు సచివాలయం వద్ద "అవ్వ - తాతలు" ఉదయం నుంచి మండుటెండలో పడిగాపులు కాస్తున్నారు.ప్రతి సచివాలయం వద్ద టెంట్లు వేసి, వృద్ధులు ఎండ తీవ్రతకు గురికాకుండా, దాహార్తి తీర్చేందుకు మంచినీటి సౌకర్యాన్ని తగిన సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ప్రతి పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేశారు. కానీ ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ తర్లుపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు సచివాలయం వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయలేదు. దీంతో వృద్ధులు మండుటలోనే భోజనానికి సైతం వెళ్లకుండా పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎంపీడీవో బి.చంద్రశేఖర్ ప్రత్యేకించి అచ్యుతరావు కు ఫోన్ చేసి, ఉదయాన్నే టెంట్లు వేసి, తగిన వస్తువులు ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుకు తెలిపారు. సచివాలయం వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి పెన్షన్ నగదును తీసుకురావడానికి వెళ్లి సాయంత్రం నాలుగు గంటలకు నగదు తీసుకొని వచ్చారు. ఈలోగా వృద్ధులకు ఎండ తీవ్రతను, దాహార్తిని తీర్చేందుకు కనీస వసతులు ఏర్పాటు

చేయవలసిన నైతిక బాధ్యతను పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు విస్మరించారు. ఆదేశించిన ఎంపీడీవో మాటను సైతం పెడచెవిన పెట్టారు .ఇదేమిటని ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తించాడు. మీరెవరు మమ్మల్ని ప్రశ్నించడానికి అంటూ దూషణలకు దిగాడు. ఈ పంచాయతీ కార్యదర్శి కొందరు అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకే, ప్రతిపక్ష పార్టీపై బురదజల్లేందుకు, వాలంటీర్లు లేకుంటే మీ పరిస్థితి దుర్భరం అంటూ, మళ్లీ జగన్నే గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని, నేరుగానే పెన్షన్ దారులతో అన్నట్లు గుసగుసలాడుకుంటున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు వాలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ ని నిలిపివేశారు. ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సైతం, అధికార పార్టీ గెలుపు కోసం, పంచాయతీ కార్యదర్శి ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.అనంతరం సచివాలయం వద్దకు వచ్చిన డిఆర్డిఏ ఏపీఎం దుగ్గిం పిచ్చయ్య హడావిడిగా టెంట్లు వేయించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను బేకాతలు చేస్తూ, ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఈ నిర్లక్ష్యపు పంచాయతీ కార్యదర్శిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేసి చూడాల్సిందే.

వైసీపీలోకి అత్యధిక సంఖ్యలో చేరికలు

ఉలవపాడు, మేజర్న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో మండలంలోని ఉలవపాడు, కరేడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

రామసుబ్బమ్మకు

జడ్పి చైర్పర్సన్ వెంకాయమ్మ ఘన నివాళి

వెలిగండ్ల, మేజర్న్యూస్: జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాతృమూర్తి గుంటక రామసుబ్బమ్మ (80) మంగళవారం హైదరాబాదులో మృతి చెందారు. మృతురాలి స్వగ్రామం వెదుళ్ళ చెరువులో బుధవారం సాయంత్రం అంతిమయాత్ర దహన సంస్కార కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తల్లి మరణ వార్త తెలుసుకున్న ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వెదుళ్ళ చెరువులోని ఆమె

స్వగృహంలో భౌతిక కాయానికి నివాళులర్పించి గుంటక తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రముఖులు కనిగిరి వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్పర్సన్ పులి శాంతి, జడ్పిటిసిలు దంతులూరి ప్రకాశం, మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి మండలంలోని వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నాయకులు రామన తిరుపతి రెడ్డి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ పోలా సుబ్రహ్మణ్యం, మండలంలోని వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్

కోట నరసింహులు గుండెపోటుతో మృతి

గిద్దలూరు, మేజర్న్యూస్: గిద్దలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, కీలక వైసిపి నేత కోటా నరసింహులు అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తపరిచారు.

జిల్లాలో పోలింగ్ కేంద్రం నం. 1 'పాలుట్ల

మారుమూల గ్రామంలో పర్యటించిన కలెక్టర్ దినేష్ కుమార్

ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన

అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రమైన ఒంగోలుకు సుమారు 190 కిలో మీటర్ల దూరంలోని ఒక మారుమూల గ్రామం. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ఈ నియోజకవర్గ కేంద్రానికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. జిల్లా కేంద్రంలో పాటు నియోజకవర్గ కేంద్రానికీ దూరంగా ఉన్నప్పటికీ వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోని మొత్తం 2183 పోలింగ్ కేంద్రాల్లో ఇక్కడ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రమే క్రమ సంఖ్య పరంగా మొదటి స్థానం దక్కించుకుంది. ఆ గ్రామం పేరు...పాలుట్ల.

80 శాతం పోలింగ్ నమోదు లక్ష్యం....

దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్నందున ఈ గ్రామస్తులకు విద్యుత్, నీటి సౌకర్యాన్ని సోలార్ పవర్ సిస్టం, బోర్వెల్స్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తున్నది. సుమారు 3000 మంది జనాభా ఉన్న ఇక్కడ ఓటర్లు 961 మంది ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ 70 శాతం పోలింగ్ నమోదైనది. ఈసారి కనీసం 80 శాతం నమోదయ్యేలా చూడాలని అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. తద్వారా మారుమూల గ్రామమైనప్పటికీ ఇతర గ్రామాలకు ఇది ఆదర్శంగా ఉండేలా దృష్టి సారించింది. ఈ దిశగా ఓటర్లలో చైతన్యం కల్పించేలా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ అధ్వర్యంలో బుధవారం ఎక్కడ ' స్వీప్' కార్యక్రమం నిర్వహించింది. ముందుగా పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు కల్పించిన కనీస మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు.

అర్హులందరూ ఓటు వేయాలి - కలెక్టర్ దినేష్ కుమార్

అనంతరం స్థానికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అర్హులందరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓటు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, దానిని వినియోగించుకోవలసిన బాధ్యత కూడా ఓటర్లపై ఉన్నదని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుకే తనతో పాటు ఎన్నికలకు సంబంధించిన అధికారులు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో పేరు ఉండి, వలస వెళ్లిన వారందరినీ కూడా ఎన్నికల సమయానికి వచ్చేలా చూడాలని ఆయా కుటుంబ సభ్యులకు సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఓటర్ల చేత కలెక్టర్ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ఆవశ్యకతను తెలిపేలా స్వీప్ నోడల్ అధికారులు రూపొందించిన పోస్టర్లను స్థానికుల ఇళ్లకు అతికించి ఓటర్లలో అయన స్ఫూర్తిని నింపారు. ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీ.డీ.పీ.టీ.(మార్కాపురం) జి.వి‌ష్ణు అపావ్, సబ్ డీ.ఎఫ్.ఓ ఏ.వేణు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారులు జ్యోతి, బి.రవి, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ, డీ.ఎల్.డీ.ఓ సాయి కుమార్, తహశీల్దార్ సోమా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే పెన్షన్ల పంపిణీలో వైకాపా జాప్యం: నరేంద్ర వర్మ

బాపట్ల మేజర్‌న్యూస్: గడచిన అయిదేళ్ల వైసీపి పాలనలో ప్రజలకు చేసిన ప్రగతి గురించి చెప్పుకోవడానికి ఏం లేక, తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఫెన్షన్లు రాకుండా చేస్తున్నారని వైసీపి నాయకులు ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని, నీచపు ఓటు రాజకీయాలకు పాల్పడుతున్నారని బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మండిపడ్డారు. వృద్ధులు, వికలాంగుల ఫెన్సన్ అడ్డు పెట్టుకొని ఇలాంటి దుష్ప్రచారాలను మానుకోవాలని ఆయన వైసీపీని హెచ్చరించారు, ఫెన్షనర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సచివాలయ సిబ్బందితో యధా విధంగా పెన్షన్లు లబ్ధిదారులకు అందేలా చూడాలని బాపట్ల జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. వాలంటీర్ వ్యవస్థకు తామేమీ వ్యతిరేకం కాదని, ఎన్నికల నియమావళిలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే వాలంటీర్లను ఎన్నికల వరకు విధులకు దూరంగా ఉంచిందన్నారు. వృద్ధులు, వికలాంగులు ఎండల్లో ఫెన్సన్ కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో 175 నియోజకవర్గ అసెంబ్లీ స్థానాల అభ్యర్థులతో పాటు ఎంపీ అభ్యర్థులు సైతం అందు బాటులో ఉన్న తహసిల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందిస్తున్నట్లు నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల పార్లమెంట్ టీడీపి, జనసేన, బీజేపి పార్టీల కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఫెన్షన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు నెలలు పాటు వృద్ధులు, వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, సచివాలయ సిబ్బందితో ఫెన్సన్ ప్రక్రియను పూర్తి చెయ్యాలన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే మూడు వేల రూపాయలు ఉన్న ఫెన్సన్ నాలుగువేలు చేయడంతో పాటు మొదటి నెల నుండే లబ్ధిదారుల ఇంటికే అందిస్తామని అన్నారు.అనంతరం బాపట్ల పట్టణం, భీమవారిపాలెం లోని సచివాలయం వద్దకు వెళ్లి పెన్షషన్ దారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం వైఫల్యాలను వారికీ తెలియజేసారు.

24 గంటల అందుబాటులో జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు-2024 సందర్భంగా ఒంగోలు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు 24 గంటలు పనిచేసేలా 08592 288599 టెలిఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇంచార్జి వరకుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ఓటర్లు ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులనుపై తెలిపిన ఫోన్ నంబర్‌కు తెలపవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

సైకో జగన్‌ను సాగనంపుదాం

చంద్రన్న సంక్షేమ పాలనను స్థాపించుకుందాం

సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి

ఒంగోలు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

భాగ్యనగర్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల, రాఘవరెడ్డి, షేక్ రియాజ్, యోగయ్య యాదవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి, సైకోను ఇంటికి సాగనంపుదాం, చంద్రన్న సంక్షేమ పాలనను స్థాపించుకుందామని ఎన్డీయే కూటమి నేతలు ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం 20వ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌తో పాటు మాగుంట రాఘవరెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఇంటింటా పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అందించేలా సంక్షేమ, అభివృద్ధి పథకాలపై వివరించారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించి సంక్షేమ చంద్రన్న ప్రభుత్వాన్ని స్థాపించుకుందామని సూచించారు. కూటమి ఒంగోలు ఎంపి, అసెంబ్లీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బండారు మాధన్, జూటూరి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బోయపాటి హరిబాబు, కేశన శేషమ్మ, నల్లూరి అశోక్, తన్నీరు వాసు, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ బిడ్డగా ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

3వ రోజు గ్రామాల పర్యటనలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. అశోకు రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలను కోరారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా 3వ రోజు బెస్తవారిపేట మండలం, కోనపల్లె గ్రామం నుండి ప్రారంభించి సింగసానిపల్లె, పోగుళ్ళ, శింగరపల్లె, హనుమాయపల్లె, బాలేశ్వరపురం, బార్లకుంట, గలిజేరుగుళ్ళ, చెన్నుపల్లె, పీవీ పురం, జెన్నీవారిపల్లె, చెరుకుపల్లె, ఘంటాపురం, బసినెపల్లె, అక్కపల్లె, ఎంపీ చెరువు, కొత్తపేట, ఖాజీపురం, పిట్టకాయగుళ్ళ, జేసీ అగ్రహారం, గ్రామాలలో పర్యటించిన వారు స్థానిక గ్రామస్తులతో, ప్రజలతో, మహిళలతో మాట్లాడి రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. తాను ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానికంగా నివాసం ఉంటానని మీకు ఏ సమస్య వచ్చిన మీ ముందుటానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి మండల అధ్యక్షుడు సొరిడ్డిమోహన్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పూనూరు భూపాల్‌రెడ్డి జనసేన, జిల్లా కార్యదర్శి లంక నరసింహారావు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం

'ఇంటింటి మన కందుల' ఆముదాలపల్లి గ్రామపంచాయతీలో విగ్నేష్ రెడ్డి

పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి బుధవారం పొదిలి మండలం ఆముదాలపల్లి గ్రామపంచాయతీలోని రాములేడు నిమ్మవరం ప్రచారం నిర్వహించారు. ఇంటింటి మన కందుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుల నారాయరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేష్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. మన ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డి మరియు మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రిని గెలిపించాలని ఇంటింటి తిరుగుతూ ఎన్నికల ప్రచారం జోరుగా చేస్తూ కోరారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వినర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు,మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్,నరసింహారెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ , మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, అల్లాటపల్లి చెన్నారెడ్డి, ఎనిమిరెడ్డి, వెంకట్ రెడ్డి, భీమవరం కొమ్మినేని రమణయ్య, ప్రసాద్, నరేష్, జక్కంపూడి బాలకోటయ్య, ఏటి ఏడుకొండలు, యన్నం కొండలు, యన్నం శ్రీను, సల్లవారిపాలెం ఎలమంద, కోటేశ్వరరావు,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మార్కాపురం మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దిరాల నర్సారెడ్డి, మండల టిడిపి యువ నాయకుడు నిడమనూరి వెంకటేశ్వర్లు (బలరాం), గ్రామపంచాయతీ అధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

భాజాపాలో చేరిక

కందుకూరు, మేజర్న్యూస్: రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని కోరుకుంటూ భాజపా లో చేరుతున్నట్లు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలం శాకవరం గ్రామానికి చెందిన తాటిపర్తి సుధీర్ ,బొడ్డు దేవదాసులు బిజేపిలో చేరారు. ఈసందర్భంగా రాష్ట్ర కౌన్సిల్

సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, నియోజకవర్గం సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సహ సమన్వయకర్త జొన్నాదుల సురేషు ,జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం కందుకూరు వివి పాలెం మండల అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు కూచిపూడి డేవిడ్ కరుణ ఉపాధ్యక్షులు అమరనాధుని మాల్యాద్రి నాయుడు బొర్రా కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సుండి మురళీధర్ కోశాధికారి చిన్ని పాండురంగయ్య ఓబీసీ మోర్చా పట్టణ శాఖ అధ్యక్షులు మాటూరి రమేష్ నాయుడు నాగినేని ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంలోకి కొనసాగుతున్న వలసలు

ముండ్లమూరు, మేజర్న్యూస్: మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిభర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో

చేరారు. ఈ సందర్భంగా వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్సీ కాలనీకి చెందిన దార్ల పాల్ కుమార్, దార్ల యాకోబు, దార్ల రమేష్, పునుగుపాటి వెంకటరత్నం, గుమ్మడి హనుమంతరావు, జంగం మరియబాబు, ఉమ్మడి శ్రీను, ఓసీ కాలనీకి చెందిన పర్వతనేని ఆంజనేయులు, జిల్లెల్లమూడి వెంకటేశ్వర్లు, జిల్లెల్లమూడి శంకర్రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లెల్లమూడి చౌదరి, గురునాధం, రెడ్డిమాను రాఘవులు, యూనిట్ ఇంచార్జి పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బుర్రా మధుసూదన్‌ను కలసిన మండలం వైకాపా నాయకులు

కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైకాపా అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కందుకూరు మండల వైకాపా నాయకులు కలిశారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి కందుకూరులో కూడా కొనసాగాలంటే జగన్ పంపిన బుర్రా మధుసూదన్ యాదవ్ గెలిపించుకుంటేనే సాధ్యమవుతుందని కలసిన సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకులతో మాట్లాడుతూ మీరు కాదు నేనే మీతో చేరాను నియోజకవర్గంలో మానుగుంట మహీందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదరించినట్లుగానే నన్ను కూడా ఆదరించండనికోరారు. ఈ కార్యక్రమంలో తోకల కొండయ్య, గంగవరపు వెంకటరావు, చీమల వెంకటరాజా,ఎ.శ్రీనివాసులు,, ఇంటూరి మాధవరావు, వీరమల్లు శీను,, కూనం సింగారెడ్డి, ఎనమద్రి సుబ్బారావు, నాగేశ్వర్ రెడ్డి, వెంకారెడ్డి, కూనం రామకృష్ణారెడ్డి, ఈదర రమేష, గుళ్లా రోశయ్య , వెంకటేశ్వర రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, అత్తంటి వసంతరావు, ఏ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేమవరంలో వైసిపిని వీడి 20 కుటుంబాలు గొట్టిపాటికి సంఘీభావం

బల్లికురవ, మేజర్న్యూస్: మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బుధవారం వైసిపిని వీడి అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గరికపాటి సుబ్బారావు, గరికిపాటి ధర్మయ్య, పొత్తూరి సతీష్, గరికపాటి రామకృష్ణ, గరికపాటి సత్యనారాయణ, గరికిపాటి చలపతి, గరికపాటి రామకోటేశ్వరావు, పొత్తూరి సుబ్బారావు, రామారావు, గోవర్ధనయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నగదు, మద్యం రహిత రాజకీయాలకు నాంది పలుకుదాం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడమే పార్టీ అజెండా...

నిత్యం ప్రజా సేవలోనే ఉంటా...

తన ఓటర్లకు 50 శాతం రాయితీపై వైద్య సేవలు...

9 గ్యారెంటీ లతో ప్రజల్లోకి...

నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలిపేందుకు కృషి...

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిషోర్ బాబు

అద్దంకి, మేజర్ న్యూస్: నగదు, మద్యం రహిత రాజకీయాలకు నాంది పలుకుదామని అద్దంకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్ బాబు అన్నారు. పట్టణంలోని రామ్ నగర్ నందు గల ఆయన స్వగృహంలో బుధవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం బుధవారం ప్రకటించిన

తొలి జాబితాలో అద్దంకి నుంచి తన పేరుని ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సేవ చేయాలంటే మద్యం, నగదు పంపిణీ చేయాల్సిన అవసరం లేదని, ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి ఆదర్శ రాజకీయాలకు స్వాగతం పలుకుదాం అన్నారు. అద్దంకి ప్రాంతంలోనే పుట్టి పెరిగానని అందరికీ సుపరిచితుడునని అన్నారు. గెలుపోటములను పక్కనపెట్టి రానున్న ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజాసేవలోనే కొనసాగుతానన్నారు. తన ఓటర్లకు 50 శాతం రాయితీపై కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో ఎంతోమందికి ఆహారం అందించాలని, పట్టణ అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2029 నాటికి అద్దంకి నియోజకవర్గ రాజకీయ స్వరూపాన్ని మార్చే విధంగా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పిసిసి నాయకులు కోరే సురేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ అజెండాగా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలోని 9 గరెంటీలతో పేదలకు మేలు జరుగుతుందని, ఈ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్లు కొట్టుకుపోయిన మరమ్మత్తులు జరిపించలేదంటే ఇసుకను తవ్వి ధనార్జన కోసమే ఇంతటి దారుణానికి ఒడిగట్టిన అధికార పార్టీ నేతల ఆగడాలను ప్రశ్నిస్తామన్నారు. రానున్న రోజుల్లో అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కబలా సుబ్రహ్మణ్యం, పీవీ సురేష్ బాబు, నాగార్జున, మస్తాన్ వలి, రోజా రాణి, ఆప్ పార్టీ నాయకులు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

దశదినఖర్మ వేడుకల్లో పలువురు నాయకులు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణ ప్రముఖులు సంగిశెట్టి పెదవెంకటేశ్వర్లు దశదినఖర్మ వేడుకల్లో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి, పలువురు నాయకులు పాల్గొని పెదవెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఇద్దరు వాలంటీర్లను విధుల నుంచి తొలగింపు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దేశాయి పేట -3 వ సచివాలయం క్లస్టర్ నెంబర్24 గ్రామ వాలంటీర్ జి.వీర మోహన్, క్లస్టర్ నెంబర్ 36 వాలంటీర్ జి.శంకరరావులను ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందున విధుల నుండి తొలగిస్తూ బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్ రూతమ్మ ఉత్తర్వులు జారీ చేసినట్లుగా ఒక ప్రకటనలో తెలియజేశారు. మార్చి 16వ తేదీ నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన కారణంగా మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు లేక వాలంటీర్లు అందరూ ఖచ్చితంగా ప్రవర్తనా నియమావళి అమలు చేయవలసి ఉన్నదని, అందుకు వ్యతిరేకంగా ప్రవర్తించిన ఎవరిని ఉపేక్షించేది లేదని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు అట్టి పుల్లంఘనలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. కానీ ఇద్దరు వాలంటీర్లు ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకిస్తూ, రాజకీయ నాయకుల సమావేశాలలో దేశాయిపేట నందు పాల్గొన్నారని, ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి వాస్తవాలు ధృవీకరించుకొన్న తదుపరి వారిని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు చేసినట్లుగా తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రానున్న ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆదేశాలను సమావేశాలు, టెలికాన్ఫరెన్స్ ద్వారా అందిస్తున్నారని ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల యందు తగు వసతులు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల ఫిర్యాదులను చీరాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సూచనలతో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వేటపాలెం మండల తాసిల్దార్ శ్రీకృష్ణ కాంత్ తెలియజేశారు. మండలానికి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు చేయుటకు ఎప్పటికప్పుడు అమలును పర్యవేక్షించుటకు మండలానికి నోడల్ అధికారిగా ఎం.వి.ఎస్ శర్మ, పాలనాధికారి, వేటపాలెం మండలం వారికి నియమించడం జరిగినదని వారు ప్రతి రోజు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను సందర్శిస్తున్నారని నోడల్ ఆఫీసర్ ఎం.వి.ఎస్ తెలియజేశారు. ఎన్నికల నియమావళి మేరకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, హోర్డింగ్లను, జండాలను, గోడ వ్రాతాలను తొలగించడం జరిగిందని, విగ్రహాలకు, శిలాఫలకాలకు డి ఫేసింగ్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఎన్నికలు పూర్తి అయ్యి ఎన్నికల కమిషన్ వారిచే కోడ్ పూర్తి అగు వరకు అన్ని రాజకీయ పక్షాల, నాయకులు ఎన్నికలు సజావుగా జరుగునట్లు సహకరించవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తాసిల్దార్, వేటపాలెం ఎంసిసి నోడల్ ఆఫీసర్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ దాహం తీరనిది

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని సంగు పాలెం గ్రామ ప్రజలకు త్రాగునీరుశాపంగా మారింది చివరికి ఈ గ్రామాల్లో ఆడపిల్లలను ఇచ్చేందుకు ఇతర గ్రామ ప్రజలు భయపడుతున్నారు. గుక్కెడు త్రాగునీరు రావడం లేదు ప్రజల గొంతు తడి ఆడడం లేదు త్రాగు నీరు దొరకఖ చిన్నారులు వృద్ధులు గ్రామ ప్రజలు అలమటిస్తున్నారు.సుమారు 35 లక్షలతో చందోలు నుండి సంగు పాలెం కోడూరు గ్రామాలకు మంచినీటి పైపులై స్కీము తీసుకొచ్చినప్పటికీ చివరికి నిరుపయో గంగా మారింది. ఒకపక్క వేసవికాలం తరుముకొస్తున్న మండల గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టకుపోవడం చివరికి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య ఎన్నో ఏళ్లగా మారింది.ఈ తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే మండల గ్రామ స్థాయి అధికారులకు ప్రజా ప్రతినిధులకు బ్యాండ్ మేళం మోగించక తప్పదని గ్రామ ప్రజలు తీవ్రంగా మండిపడు తున్నారు.

పేదల దాహార్తి తీర్చడమే గునుపూడి లక్ష్యం

పొదిలి, మేజర్‌న్యూస్: పేదల దాహది తీర్చడమే మాజీ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు గునుపూడి భాస్కర్ ధర్మపత్ని గునుపూడి మాధవి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో 15 సంవత్సరాల నుండి స్థానిక పెద్ద బస్టాండ్ లో కూలింగ్ మినరల్ వాటర్ చలివెంద్రంకి శ్రీకారం చుట్టారు. ఆ చలివేంద్రాన్ని గునుపూడి భాస్కర్ మాతృమూర్తి రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గునుపూడి వరలక్ష్మమ్మ ను పలువురు నాయకులు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కన్న పేగు బంధాన్ని మరిచి వృద్ధాశ్రమంలో చేరుస్తున్న నేటి తరుణంలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వివిధ సేవా కార్యక్రమాలు తనయుడు గునుపూడి చేపట్టటం అభినందన నియమని పలువురు అభినందించారు. ఈ క్రమంలో రోజురోజుకి పెరుగుతున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పేదలకు పులిహోర, పెరుగన్నం అందజేశారు. కార్యక్రమంలో గునుపూడి జి సి సుబ్బారావు, గునుపూడి మధు, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వనర్ ముల్లా ఖుదుస్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమాం సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఏర్రం వెంకటరెడ్డి, పోల్ల నరసింహారావు యాదవ్, బిట్స్ అధినేత బెల్లంకొండ శ్రీనివాస్ రావు , టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, ముల్ల ఖయ్యూం, ఉప్పు నాగేశ్వరరావు, ముల్ల బుచ్చిబాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామి రాజా, ఒగ్గు వెంకటేశ్వర్లు, భూమా రాంబాబు, మైనారిటీ నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహర్ ఉన్నిసా బేగం, వీరిశెట్టి సురేష్, షేక్ సందాని, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రూపురేఖలు మార్చేది జాతీయ కాంగ్రెస్ పార్టీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా పేరుపొందిన ఆంధ్ర రాష్ట్ర రూపురేఖలను జాతీయ కాంగ్రెస్ పార్టీ మారుస్తుందని వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు అన్నారు. వేమూరు నియోజకవర్గ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బూరగ సుబ్బారావును అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో భట్టిప్రోలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంజరిగింది.సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు అధ్యక్షవహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాడికొండ మాట్లాడుతూ వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థిగ బూరగ సుబ్బారావును అధిష్టానం నియమించడం జరిగిందని ప్రతి ఒక్కరూ జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.అభ్యర్థి సుబ్బారావు ఉమ్మడి గుంటూరు జిల్లా వాసి అని,ఈయన భట్టిప్రోలు మండలం సూరేపల్లి శివారు వేమవరం గ్రామంలో బేబీ రమాబాయిని పరిణయ మాడారన్నారు.అభ్యర్థి సుబ్బారావువిద్యా వంతుడు,స్నేహశీలి,సేవా తత్పరుడని తెలియపరిచారు. విద్యార్థికుల కుటుంబం నుంచి వచ్చిన సుబ్బారావు ప్రస్తుతం రియల్ ఎస్టేట్ బిజినెస్ లో పరిణితి చెందారన్నారు.అభ్యర్థి సుబ్బారావు మాట్లాడుతూ తనకు వేమూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నిక కావటానికి కృషిచేసిన మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుతం బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న జెడి శీలం కు,వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీగెలుపునకు, బలోపేతానికి తమ శక్తి వంచన లేకుండా ప్రజలతో మమేకమై ఉంటానన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు,ఓటర్ మహాశయులకుఆయన అభినందనలు తెలిపారు.తొలుత ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సమావేశంలో భట్టిప్రోలు పట్టణ అధ్యక్షులు గౌస్ బెగ్,అమృతలూరు మండల అధ్యక్షులు దేవరపల్లి అంబేద్కర్, కొల్లూరు మండల అధ్యక్షులు కూడేటి నగేష్,జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా కార్యదర్శి తాడిపర్తి ప్రసాద్, వేమూరు సోషల్ మీడియా కన్వీనర్ నల్లూరి గోపి,భట్టిప్రోలు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాతంగి అనిల్, అమృ తలూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ జగదీష్, జిల్లా కార్యదర్శి చైతన్య రాజు,చుండూరు మండలం నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీస్ అధికారులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడమే కాకుండా, గ్రామాల పరిధిలో ఉన్న నిర్మానుష్య ప్రదేశాలు, ఆకతాయిలు, చెడు నడత కలిగిన వ్యక్తులు సంచరించడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో కూడా ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరిగింది. మద్యం, నగదు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి అవకాశం వున్న ఇతర వస్తువులు అక్రమ రవాణాను అరికట్టడానికి నిర్వహిస్తున్న వాహన తనిఖీలలో కూడా సాయుధ బలగాలను వినియోగించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా తగిన భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అందులో భాగంగా సమస్యాత్మక గ్రామాలలో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నా మన్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో కూడా సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి వాహన తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని, దీనికోసం సాయుధ బలగాలను కూడా వినియోగిస్తున్నామన్నారు. బాపట్ల రూరల్ ఎస్ఐ ఆధ్వర్యంలో పిట్టువారి పాలెం గ్రామంలో, చిన్నగం జాం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆధ్వర్యంలో వారి స్టేషన్ పరిధిలోని చింత గుంపల్లి గ్రామంలో మేదరమెట్ల ఎస్ఐ ఆధ్వర్యంలో వారి స్టేషన్ పరిధిలోని బొడ్డువారి పాలెం గ్రామాలలో సాయుధ బలగాలతో కలిసి సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామ పరిధిలో ఉన్న అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాల లో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలి పారు. జిల్లాలో ఎవరైనా ఎక్కడైనా అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడిన, ఎన్నికలు నియమావళి అతిక్ర మించిన, ప్రజలను ప్రలోభాలకు గురిచేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.